ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

అందాలరాణి పెండ్లికుమార్తె
లక్స్, ఎంప్రాయిడరీ మరియు నైలాన్
చీరెలలో
మరింత ప్రకాశిస్తుంది
పెండింగ్ ఎన్నికకు ప్రత్యేకమైనవి
బూల్ చంద్ అండ్ కంపెనీ
ఆబిడ్స్‌రోడ్, హైదరాబాద్ ఫోన్ 86288
(Khan & Sons)

బెంగాల్ బ్యాంప్స్
జి.ఎస్. పరశురామ్ & కో.,
హైదరాబాద్.4 A.P.

సంపుటి : 14 సంచిక 128 * సికిందరాబాద్ 13—2—1974 బుధవారం * 4 పేజీలు : 14 పైసలు

# రాష్ట్రంలో ఏప్రిల్ 27న ఉపఎన్నికలు

## ఎనిమిది నియోజక వర్గాలలో ఒకే రోజున పోలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 12

రాష్ట్ర విధాన సభలో ఖాళీగా ఉన్న ఎనిమిది స్థానాలకు ఏప్రిల్ 27వ తేదీన ఉప ఎన్నికలు జరగనున్నాయి

అన్ని నియోజక వర్గాలలోనూ ఒకే రోజున పోలింగ్ జరుగుతుంది

ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై కార్యక్రమం గురించి ప్రకటించారు

నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు మార్చి 27.

ఉప ఎన్నికలు జరిగే నియోజక వర్గాల పేరు: కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం ఉయ్యూరు; చిత్తూరు జిల్లాలోని చిత్తూరు, కార్వేటి నగరి, కడపజిల్లాలోని రాజంపేట, నల్లగొండజిల్లాలోని రామన్నపేట, ఆదిలాబాద్ జిల్లాలోని ఆర్మూరు, మహబూబ్ నగర్ జిల్లాలోని ఆలంపూర్.

(ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆందోళనకు మద్దతుగా శ్రీ బి. రత్నసభాపతి (స్వతంత్ర) తమ సభ్యత్వానికి రాజీనామా చేసిన స్థానంగా రామన్నపేటలో ఉపఎన్నిక

## నాయక్‌కు కర్ణాటక ముఖ్యమంత్రి టెలిగ్రాం

బెంగుళూరు, ఫిబ్రవరి 12 (పి.టి.ఐ.)

మహారాష్ట్రలోని కన్నడిగులకు రక్షణ నివ్వాలని ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌ను కోరుతూ కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడొక టెలిగ్రామ్ పంపారు.

## ఈనెలలో ముఖ్యమంత్రి ఒరిస్సా పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 12

ఒరిస్సాలో ఎన్నికల ప్రచారానికై ముఖ్యమంత్రి వెంగళరావు ఈ నెల 19వ తేదీ నుండి మూడు రోజులపాటు పర్యటన జరుపుతారు.

మన రాష్ట్రానికి ఆనుకునివున్న బరంపురం, పర్లాకిమిడి, రాయగడ్ నియోజక వర్గాలలో ఆయన పర్యటిస్తారు ఈ నెల 21వ తేదీ రాత్రికి ఆయన విశాఖపట్టణం చేరుతుంటారు.

## సరిహద్దు వివాదంపై ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు లేవు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన

బొంబాయి ఫిబ్రవరి 12 పి.టి.ఐ.)

17 సంవత్సరాలనుండి కొనసాగుతున్న మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఎట్టి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయలేదని మహారాష్ట్ర విధానసభలో ముఖ్యమంత్రి వి. పి. నాయక్ నేడు తెలిపారు.

ఆర్.ఎం. పింటో (కాం.) మరో పదిహేడు మంది వేసిన ప్రశ్నకు నాయక్ సమాధానమిస్తూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను త్వరితంగా పరిష్కరించవలసిన ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం గుర్తించినదని అన్నారు.

గత సంవత్సరం డిసెంబర్ 29వ తేదీన తమ విధానాన్ని స్పష్టపరిచామని నాయక్ కోరుతూ కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడొక టెలిగ్రామ్ పంపారు.

## ఘంటసాల పేరిట ఆచార్య పీఠానికై

నగర సభ యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, ఫిబ్రవరి 12

కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థంగా రాష్ట్రంలో మూడు సంగీత విద్యాలయాలు నెలకొల్పడానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని రాష్ట్రంలోని సంగీతకళాశాలలో ఆయన పేరిట ఆచార్య పీఠాన్ని నిర్వహించాలని నేడిక్కడ హైదరాబాద్ ఫిలిమ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభ ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని కోరినది.

సభకు సంఘ అధ్యక్షుడు శ్రీ జి. యస్. వరదాచారి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, మునిసిపల్ పాలనాశాఖ మంత్రి శ్రీ తళ్లా సుబ్బారాయుడు మంటసాలకు శ్రద్ధాంజలి ఘటించారు ఆయన ఆశయ సిద్ధికి కృషిచేయడమే ఆయనకు సముచితమైన నివాళి అని అన్నారు సభలో వచ్చిన సూచనలను అమలు జరిపించడానికి ప్రభుత్వస్థాయిలో ప్రయత్నిస్తామని కూడా శ్రీ మండలి అన్నారు.

చలనచిత్ర పరిశ్రమ తరపున శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి, హైదరాబాద్ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి తరపున శ్రీ ఎస్. టెలువరాజ్, నగర ఉపన్యాసకుల తరపున శ్రీ బి. నాగేశ్వరరావు, మద్రాసు ఫిలిమ్ ఆర్టిస్టుల శ్రీ మాగాపూర్ చంద్రశేఖర్, తెలుగు తరపున సంపాదకులు శ్రీ బి ఎస్. లాండిల్య ఆంధ్ర ప్రదేశ్ సినీగోయర్స్ సంఘ కార్యదర్శి శ్రీ బి కిషన్, ఘంటసాల రజతోత్సవ సంఘం కార్యదర్శిగా ఉన్న శ్రీ ఆర్.వి రామబ్రహ్మాన్ మాట్లాడారు. శ్రీ పి యస్.ఆర్. ఆంజనేయులు శ్రీ తిర్మానాన్ని ఒక నిమిషం మౌనాన్ని పాటించి సభ ఆమోదించినది

## ముఖ్యమంత్రి, గవర్నర్ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (పి. టి. ఐ)

సుప్రసిద్ధ గాయకుడు స్వర్గీయ మంటసాల వెంకటేశ్వరరావు స్మృతికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు నివాళులర్పించారు.

"సంగీతం ఆయన అణువణువునా నిండిపోయినది. తమ పాటలతో ఆయన మన హృదయాలను దోచుకున్నారు" అని ముఖ్యమంత్రి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు

మంటసాల మృతికి గవర్నర్ శ్రీ బండూభాయ్ దేశాయ్ కూడా తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు మంటసాల మృతితో దేశం ఒక గొప్ప గాయకుడిని కోల్పోయినదని ఆయన అన్నారు.

## ఫిలిం సంస్థల మూసివేత

మంటసాల మృతి పట్ల సంతాపం తెల్పడానికి హైదరాబాద్ రాష్ట్ర ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్స్ ప్రత్యేక సమావేశం జరిపినది. సంతాప సూచకంగా నేడు సికిందరాబాద్‌లోని ఫిలిమ్ వ్యాపార సంస్థలన్నిటిని మూసివేశారు.

## రాణిగంజ్ వర్తకుని నుండి రైల్వేకు చెందిన ఇనపగొట్టాల స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాదు ఫిబ్రవరి 12

రైల్వేలకు చెందిన కొన్ని ఇనపగొట్టాలను అక్రమంగా నగర ఉంచుకున్న నేరానికిగాను రాణిగంజ్‌లోని ఒక వ్యాపారస్తుని రైల్వే పోలీసులు ఆదివారం 12 గంటలకు స్వాధీనపరచుకున్నారు.

## పేరుభొట్ల పాలెం కమిషన్ నియామకంపై అధికార ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (పి.టి.ఐ)

నాగార్జునసాగర్ పాలేకు కింద తవ్వబడ్డ పేరుభొట్లపాలెం లోతుబాలువ్యవస్థ పరిశీలించి దర్యాప్తు జరుపడానికి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఎ తిరుపతిస్వామిని దర్యాప్తు కమిషన్‌గా నియమించారు.

1972 జనవరిలో ఈ కాలువ తవ్వబడినిక్కడ కాంటూరు ఇవ్వడంలో ఏమైనా అవకతవకలు జరిగినవో లేదో ఈ కమిషన్ దర్యాప్తు చేస్తుంది ఇది మూడు నెలలో నివేదిక సమర్పించవలసి ఉంటుంది.

## ఘంటసాల పేరిట ఆచార్య పీఠానికై

నగర సభ యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, ఫిబ్రవరి 12

కీర్తిశేషులు మంటసాల వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థంగా రాష్ట్రంలో మూడు సంగీత విద్యాలయాలు నెలకొల్పడానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని రాష్ట్రంలోని సంగీతకళాశాలలో ఆయన పేరిట ఆచార్య పీఠాన్ని నిర్వహించాలని నేడిక్కడ హైదరాబాద్ ఫిలిమ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభ ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని కోరినది.

సభకు సంఘ అధ్యక్షుడు శ్రీ జి. యస్. వరదాచారి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, మునిసిపల్ పాలనాశాఖ మంత్రి శ్రీ తళ్లా సుబ్బారాయుడు మంటసాలకు శ్రద్ధాంజలి ఘటించారు ఆయన ఆశయ సిద్ధికి కృషిచేయడమే ఆయనకు సముచితమైన నివాళి అని అన్నారు సభలో వచ్చిన సూచనలను అమలు జరిపించడానికి ప్రభుత్వస్థాయిలో ప్రయత్నిస్తామని కూడా శ్రీ మండలి అన్నారు.

చలనచిత్ర పరిశ్రమ తరపున తమ్మారెడ్డి కృష్ణమూర్తి, హైదరాబాద్ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి తరపున శ్రీ ఎస్. టెలువరాజ్, నగర ఉపన్యాసకుల తరపున శ్రీ బి. నాగేశ్వరరావు, మద్రాసు ఫిలిమ్ ఆర్టిస్టుల శ్రీ మాగాపూర్ చంద్రశేఖర్, తెలుగు తరపున సంపాదకులు శ్రీ బి ఎస్. లాండిల్య ఆంధ్ర ప్రదేశ్ సినీగోయర్స్ సంఘ కార్యదర్శి శ్రీ బి కిషన్, ఘంటసాల రజతోత్సవ సంఘం కార్యదర్శిగా ఉన్న శ్రీ ఆర్.వి రామబ్రహ్మాన్ మాట్లాడారు. శ్రీ పి యస్.ఆర్. ఆంజనేయులు శ్రీ తిర్మానాన్ని ఒక నిమిషం మౌనాన్ని పాటించి సభ ఆమోదించినది

## అమెరికా చమురు సంస్థల జాతీయం: లిబియా ప్రకటన

ట్రిపోలి, ఫిబ్రవరి 12 (రాయిటర్)

లిబియాలోని మూడు అమెరికన్ చమురు కంపెనీలను పూర్తిగా జాతీయం చేస్తూ ప్రభుత్వం గత రాత్రి ఒక తీర్మానం చేసింది. ఆ కంపెనీ పేరు "ఎక్సాన్ ఎనర్జీస్" 'లిబియన్-అమెరికన్ ఆయిల్ కంపెనీ' 'ఆసియన్ ఆయిల్ కంపెనీ' అమెరికన్ చమురు కంపెనీలను పూర్తిగా జాతీయం చేయడం ఇదే ప్రథమం.

## నాంఫెన్‌పై ప్రభుత్వ వ్యతిరేక దళాల దాడిలో 140 మంది మృతి

నాంఫెన్, ఫిబ్రవరి 12 (రాయిటర్)

కాంబోడియాలో ప్రభుత్వ వ్యతిరేక దళాలు నేడు నాంఫెన్‌పై అర్థరాత్రి వేళ మెరుపు దాడి జరిపాయని, ఈ దాడిలో 140 మంది చనిపోయారని 200 మందికి పైగా గాయపడినారని తెలిసింది.

## పచ్చేనెల 18 నుండి రాష్ట్ర శాసన సభ సమావేశాలు

'వోట్ ఆన్ అకౌంట్' బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారని ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్ ఫిబ్రవరి 12

రాష్ట్ర శాసనసభ 'వోట్ ఆన్ అకౌంట్' బడ్జెట్ సమావేశాలు వచ్చే నెల 18వ తేదీ వారి భ్రమోత్సవని ముఖ్యమంత్రి శ్రీ జి. వెంగళరావు నేడు విలేకరులతో చెప్పారు. ఈ సమావేశాలు మార్చి నెలాఖరుదాకా జరుగుతాయి

1974-75 సంవత్సరంలో తొలిరోజుగు మూసాలకు "వోట్ ఆన్ అకౌంట్" బడ్జెటుకు ప్రభుత్వం సభ ఆమోదాన్ని కోరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. కొన్ని నెలల తర్వాత వార్షిక బడ్జెట్‌ను శాసన సభలో ప్రవేశపెట్టుతారని ఆయన తెలిపారు.

## ఆనందమార్గ్ సర్కార్‌కు జామీన్ నిరాకరణ

పాట్నా, ఫిబ్రవరి 12 (పి టి ఐ)

ఆనందమార్గ్ మతాధిపతి పి ఆర్. సర్కార్‌కు పాట్నా హైకోర్టు నేడు జామీన్ నిరాకరించినది.

## తెలంగాణా యువజన సంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (పి.టి ఐ.)

తెలంగాణా ప్రాంతం, దాని ప్రజల ప్రయోజనాల రక్షణకు కృషి చేయడానికి నిన్న జరిగిన విద్యార్థుల యువజనుల సమావేశంలో తెలంగాణా యువజన సంఘం పేరిట ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు

సమైక్యత పేరుతో తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడమే ఈ కొత్త సంఘం లక్ష్యం. దీనికి యస్. యాదవరెడ్డి కన్వీనర్

ఈసంఘానికి ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి కె సమర సింహారెడ్డి, అధ్యక్షుడిగా కార్యదర్శులుగా డాక్టర్ సుదర్శన్ వి ఓమ్ ప్రకాశ్, యస్. కృష్ణారెడ్డి, కోశాధికారిగా శ్రీ ఎం. కృష్ణారావు ఎన్నికయినారు. సంప్రదింపుల అధ్యక్షులుగా శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ఎన్నికయినారు. 16 మందితో ఒక కార్యవర్గంకూడా ఎన్నికయినది.

## అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభంవల్ల దేశంలో ఆర్థిక చిక్కులు

పరిస్థితిని చక్కబరచడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రధాని వివరణ

సహరన్‌పూర్(యు పి ఫిబ్రవరి 12 పి టి ఐ)

దేశ ఆర్థిక వ్యవస్థ పునాది దృఢంగానే ఉన్నదని, ఈ నాడు ఎదురవుతున్న క్లిష్ట పరిస్థితులను అధిగమించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు.

శ్రీమతి గాంధీ నేడు ఇక్కడ పలు కేంద్రాలలో జరిగిన సభలలో పాల్గొన్నారు ఆర్థికవ్యవస్థ పునాది బలంగా లేకపోతే ఈనాటి క్లిష్టపరిస్థితిని దేశం తట్టుకోగలిగేది కాదని ఆమె అన్నారు అంతర్జాతీయ ద్రవ్యసంక్షోభం కన్నా ఉత్తమ కాలం ఈ క్లిష్టపరిస్థితి అలాగే ఉంటుందని ఆమె అన్నారు అయితే బక్కత, క్రమశిక్షణ ఉన్నట్టయితే జాతి ఇబ్బందులన్నిటినీ అధిగమించగలదనడ లో సందేహం లేదు అని కూడా అన్నారు.

బంగ్లాదేశ్ సమస్య ఉత్పన్నమైనపుడు ఎన్నో దేశాలు దేనిన జాగ్రత్త మేరకు సహాయము అందించకున్నప్పటికీ భారతదేశం విజయవంతంగా బయటపడిందని ప్రధాని గుర్తుచేశారు

ప్రజలు పడుతున్న కష్టాలు గురించి ప్రభుత్వానికి తెలుసునని, పరిస్థితిని బాగు పరచడానికి మార్గాలు కనిపెట్టడానికి శక్తి వంతన లేకుండా కృషి చేస్తున్నదని ఆమె అన్నారు. ఇది జాతీయ సమస్య. ప్రజల సహకారాన్ని కోరేవారంతా చేయూత నివ్వాలి అని ఆమె అన్నారు

ఈ కృషిలో సహకరించడానికి బదులు ప్రతిపక్ష పార్టీలవారు ప్రజలను హింసాకాండకు రెచ్చగొట్టి కష్టాలను ఇనుమడింపజేస్తున్నారని కూడా ఆమె అన్నారు.

యు పి, ఒరిస్సా మధ్యంతర, నాగాలాండ్ ఎన్నికలలో పోటీ ఆరాష్ట్రాలకే పరిమితమైనట్టు లేదని దేశమంతటా అసంతృప్తిని సృష్టించడానికి యత్నాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు

ఇతరరాష్ట్రాలలో ప్రజలు జనలోకూర్చుని ప్రధాని ఉపన్యాసం విన్నారు కష్టాలు వచ్చినా దేశం పురోగమిస్తున్నదని ప్రధాని వారికి చెప్పారు

దెహరాడూన్‌లో ఆమె భారత విదేశాంగ నీతిని గురించి మాటాడారు. సహరన్‌పూర్‌లో ఆమె పొరుగు దేశాలతో ఆయుధాల సేకరణ గురించి చెప్పారు

## డి.సి.సి. సభ్యుల ఏకగ్రీవ ఎంపికకు రాజారామ్ సూచన

కర్నూలు, ఫిబ్రవరి 12 (పి టి ఐ)

జిల్లాకాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీకి సభ్యులను ఏకగ్రీవంగా ఎంపికచేసి జాబితాలను పంపవలసిందని కాంగ్రెస్ కార్యకర్తలకు విద్యుద్శక్తి కీలాల మంత్రి రాజారామ్ సలహా ఇచ్చారు

ఆ విధంగా అందరి ఆమోదంపొందిన సభ్యుల జాబితాలను సమర్పించని పక్షంలో పి సి సి యే తనకు నచ్చిన సభ్యులతో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేస్తుందని, అప్పుడు ఏ గొడవకు తావిచ్చిన వారయినా ఆ కమిటీలో పూర్తిగా సహకరించాలని ఆయన చెప్పారు

## నాగాలాండ్ ఎన్నికలలో తొలిఘట్టం పూర్తి

కొహిమా, ఫిబ్రవరి 12 పిటిఐ)

నాగాలాండ్ అసెంబ్లీకి మూడు దశలలో జరిగే పోలింగ్‌లో నేడు తొలిఘట్టం ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా పూర్తయింది మొత్తం 60 స్థానాలకు వరాలోనుండి నేడు 22 నియోజక వర్గాలలో పోలింగ్

గ్రామీణ నియోజకవర్గాలలో పోలింగ్ 70 నుండి 90 శాతం దాకా ఉన్నదని వార్త అందాయి కొహిమా, దిమాపూర్ లలో మాత్రం 40 శాతం మందిమాత్రమే వోట్లు వేశారు.

## మహారాష్ట్ర అసెంబ్లీలో వాయిదా తీర్మానం

బొంబాయి ఫిబ్రవరి 12 (పి టి ఐ)

సెంట్రల్ బొంబాయిలోని పి. డి. డి. చాల్స్‌లో సమృద్ధి గురించి నేడు మహారాష్ట్ర విధాన సభలో చర్చ జరిగినప్పుడు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం పదునైన విసురుకున్నారు

ఆ చాల్స్‌లో పోలీసుల కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు దానిపై వాయిదా తీర్మానాలు నేడు చర్చకు వచ్చాయి.

## నౌకా స్థావరాల విషయంలో అమెరికా నిరయంపై ఖండన

హైదరాబాద్ ఫిబ్రవరి 12 (ఎ ఎన్ ఎన్)

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా ఉంచాలన్న ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ఉల్లంఘించి, అక్కడ సైనిక స్థావరాల ఏర్పాటుకు అమెరికా నిర్ణయించడాన్ని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఐ ఎన్ టి యు సి హోటల్‌లో జరిగిన ఒక సభలో ఖండించారు

ఈ విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని సమావేశంలో ఐదు పరిదారు అమెరికా నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రపంచంలోని శాంతి కాముక శక్తులన్నీ ఐక్యం కావాలని కోరుతూ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

సమావేశానికి మాజీ మంత్రి శ్రీ పి. మహేందర్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి నరసారెడ్డి కె ప్రభాకర రెడ్డి ఎన్ రామచంద్రారెడ్డి కె ఎల్. మహేంద్ర, అమ్‌లోక్‌రామ్, పి హెచ్. వెంకటేశ్వరరావు పి ఎస్. సత్యనారాయణ యాదవ్ ప్రసంగించారు

## నాగాలాండ్ ఎన్నికలలో తొలిఘట్టం పూర్తి

కొహిమా, ఫిబ్రవరి 12 పిటిఐ)

నాగాలాండ్ అసెంబ్లీకి మూడు దశలలో జరిగే పోలింగ్‌లో నేడు తొలిఘట్టం ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా పూర్తయింది మొత్తం 60 స్థానాలకు వరాలోనుండి నేడు 22 నియోజక వర్గాలలో పోలింగ్

గ్రామీణ నియోజకవర్గాలలో పోలింగ్ 70 నుండి 90 శాతం దాకా ఉన్నదని వార్త అందాయి కొహిమా, దిమాపూర్ లలో మాత్రం 40 శాతం మందిమాత్రమే వోట్లు వేశారు.

## పత్రికా రచయితలకు మంత్రి హోదా ఇవ్వడంపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (పి టి ఐ)

ఢిల్లీలో దీనానాథ్ మిశ్ర, శంభునాథ్ శుక్లా అనే ఇద్దరు పత్రికా రచయితలను రాష్ట్ర అవార్డు కమిటీ సభ్యులుగా నియమించి వారికి మంత్రి పదవితో సమానమైన హోదా కల్పించడం పత్రికా స్వాతంత్ర్యాన్ని భంగపరచడమవుతుందని సర్వోదయ పత్రిక సంపాదకుడు శ్రీ ఎస్. కె. రావు ప్రెస్ కౌన్సిలికి ఫిర్యాదుచేశారు. మంత్రితో సమాన హోదా కల్పించిన పత్రికా రచయిత లను విధులను నిష్పాక్షికంగా నిర్వహించలేరని, ఇది పత్రికా రచయితల స్వాతంత్ర్యానికి విఘాతం కలిగించగల చర్యలకు దారితీస్తుందని శ్రీ రావు పేర్కొన్నారు.

## వచ్చేవేసవిలో నగరానికి సమృద్ధిగా నీటి సరఫరా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 12

గడచిన సంవత్సరం జంటనగరాలు తేనవిలో నీటికొరతతో కటకటలాడిపోయినవి. కాని ఈయేడు అటువంటి బాధ ఉండదు.

జంటనగరాలకు తాగునీటి సరఫరాజేసే ప్రధాన జలాశయమైన ఉస్మాన్ సాగర్‌లో నీటి మట్టం మామూలు స్థాయికి తక్కువగానే ఉన్నప్పటికి సరఫరా వేళల నియంత్రణద్వారా నీరు పొదుపు కారుతూ సరిపరింది బాటరీవర్క్స్‌శాల కూడానీరు వేసవిలో నీరు సరఫరా లేయగలుగుతారు.

సిటీ బాటరీవర్క్స్ విభాగం ఇప్పుడు ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ అధ్వర్యంలోకి వచ్చినది శ్రీ నారంతృప్తారావు ఈ ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖకు చీఫ్ ఇంజనీర్.

ఎత్తు ప్రదేశాలలోనున్న ప్రాంతాలకు చివరి భాగాలలో ఉన్న ప్రాంతాలకు కూడా నీటి సరఫరా సరిగా ఉండటానికి చర్యలు తీసుకుంటున్నారు.

గడిచిన సంవత్సరం జలాశయాలలోని అడుగు నీరు సరఫరా చేసినందున జంటనగరాలలో అంటు వ్యాధులు ప్రబలినాయి. ఈ యేడు నీటి స్వచ్ఛతకుకూడా పాడి ఏర్పాట్లు కూడా చేశారు.

సికిందరాబాద్ నగరానికి మంజీరానుండి మరికొంత నీరు లభిస్తుంది గనుక అక్కడ కూడా నీటికి ఇబ్బందిఉండదు.

## భారత్ ఎలక్ట్రానిక్స్‌లో 351 రూపాయల కనీస వేతనం

బెంగుళూరు, ఫిబ్రవరి 12 పి టి ఐ)

కార్మికులకు కనీస వేతనాన్ని నిర్ణయించాలన్న కోర్కెను భారత ఎలక్ట్రానిక్స్ సంస్థ కూడా అంగీకరించినది. హిందుస్థాన్ విమాన నిర్మాణ సంస్థ, హెచ్. ఎం. టి అదివరకే కనీస వేతనం కోర్కెను అంగీకరించినవి. కాంత్ అల్లినావర్స్‌లో మాత్రం ఇంకా చర్చలు సాగుతున్నాయి.

ఇంజనీరింగ్ అసెంబ్లీలోఉండే ఈఉద్యోగం ప్రకారం 1973 జనవరి ఒకటవ తేదీన 326 రూపాయలు ఉన్న కనీస వేతనం 1974 జనవరి ఒకటినాడు 351 రూపాయలుగాను 1974 ఏప్రిల్ ఒకటినాడు 367 రూపాయలు ఉంటుంది ఈ కొత్త కనీసవేతనం బాకీలు కింద అమలుజరుపుతామని కార్మికులకు ఆరేసి కబురు చెప్పినారు.

## ఢిల్లీ ఫార్మసిస్టుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (పి టి ఐ)

ఢిల్లీలోని ప్రభుత్వ ఆస్పత్రులలోని ఎమ్మెర్జెన్సీ ఫార్మసిస్టులు కొందరోజులుగా జరుపుతున్న సమ్మెను నేడు కొందరోగ్య శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్‌తో ఒప్పందం కుదరడంతో విరమించుకున్నారు.

## పచ్చేనెల 18 నుండి రాష్ట్ర శాసన సభ సమావేశాలు

'వోట్ ఆన్ అకౌంట్' బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారని ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్ ఫిబ్రవరి 12

రాష్ట్ర శాసనసభ 'వోట్ ఆన్ అకౌంట్' బడ్జెట్ సమావేశాలు వచ్చే నెల 18వ తేదీ వారి భ్రమోత్సవని ముఖ్యమంత్రి శ్రీ జి. వెంగళరావు నేడు విలేకరులతో చెప్పారు. ఈ సమావేశాలు మార్చి నెలాఖరుదాకా జరుగుతాయి

1974-75 సంవత్సరంలో తొలిరోజుగు మూసాలకు "వోట్ ఆన్ అకౌంట్" బడ్జెటుకు ప్రభుత్వం సభ ఆమోదాన్ని కోరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. కొన్ని నెలల తర్వాత వార్షిక బడ్జెట్‌ను శాసన సభలో ప్రవేశపెట్టుతారని ఆయన తెలిపారు.

## డబ్బును నాలుగురెట్లు చేసి ఇస్తానని మోసగించబోయిన వ్యక్తి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 12

రూపాయికి నాలుగురూపాయలుచేసి ఇస్తానని మాజీసైనికాధికారిని మోసగించబోయిన ఖరగ్‌పూర్ వాస్తవ్యుడు అవతార్‌సింగ్ ఇప్పుడు జైలులో ఉన్నారు.

నెలరోజుల కితం నగరానికి వచ్చి కింగ్‌కోఠి ప్రాంతంలో మకాంపెట్టి ఇంపాలాకార్‌లో తిరుగుతూ అవతార్‌సింగ్ మాజీ సైనికాధికారితో స్నేహం చేశారు రసాయనాలు పూసి నోటు తయారుచేసే యుక్తి తనవద్ద ఉన్నదని, రిజర్వ్‌బ్యాంక్ కలకత్తాశాఖ మేనేజర్, తాను కలిసి ఆపని చేస్తుంటామని నమ్మించి పాతికవేల రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చారు

ఈ సంగతి కాధికారి సీఐడి విభాగం పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ జగన్ మోహన్‌కు ఈ విషయం తెలిపి, అయన పర్యవేక్షణలో మోసగాడిని పట్టుకోడానికి తోడ్పడ్డారు.

అవతార్‌సింగ్ లోగడ బంగాల్, పంజాబ్, అస్సాం తదితర ప్రాంతాలలో ఇలాగే చాలా డబ్బు సంపాదించాడు

## అహమదాబాద్‌లో జయప్రకాశ్ చర్చలు

అహమదాబాద్ ఫిబ్రవరి 12 పిటిఐ

సర్వోదయ నాయకుడు జయ ప్రకాశ్ నారాయణ్ నేడు అహమదాబాద్ పురముఖులను, రాజకీయ విద్యావేత్తలను కలుసుకున్నారు తర్వాత ఆయన గవర్నర్ శ్రీ కె కె విశ్వనాథన్‌ను కూడా కలిశారు

సంఘ విద్రోహశక్తులపై గట్టి చర్య తీసుకోవాలని, ఆహారధాన్యాల రవాణాకు ఏర్పాటు చేయాలని ఆయన గవర్నర్‌కు సూచించారు

జయప్రకాశ్ రాష్ట్రంలో నాలుగు రోజులుంటారు

## బరోడా మేయర్ రాజీనామా

బరోడా, ఫిబ్రవరి 12 (పి టి ఐ)

బరోడా మునిసిపల్ కౌన్సిల్ మేయర్ శ్రీ లలిత్‌భాయి పటేల్, డిప్యూటి మేయర్ డాక్టర్ జతిన్ మోదీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ జశోక్ పరీఖ్ మరో ఇద్దరు కాంగ్రెస్ కార్పొరేటర్లు తమకు పదవీ వ్యామోహం లేదని ప్రజలకు నచ్చ జెప్పడానికి నేడు ఆయా పదవులకు రాజీనామా లిచ్చారు.

## సింథటిక్ డ్రగ్స్ సంస్థ కార్మికుల సమ్మె నిర్ణయం

హైదరాబాద్ ఫిబ్రవరి 12 (పిటిఐ)

వేతనాలు పెంచాలని బోనస్ చెల్లించాలని కోరుతూ మార్చి 18వ తేదీనుండి సమ్మె చేయడానికి ప్రభుత్వరంగం సంస్థ సింథటిక్ డ్రగ్స్ కార్మిక సంఘం నిర్ణయించింది

ఈ సంఘం హిందీ మజదూర్ సంఘానికి అనుబంధ సంస్థ

సంప్రతింపులద్వారా ఒక ఒప్పందం కుదుర్చుకోడానికి చేసిన అన్ని ప్రయత్నాల వివరం కావడంవల్ల సింథటిక్ డ్రగ్స్ కార్మికులు నాలుగు వేల మంది సమ్మె నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి ఒక ప్రకటనలో వివరించారు.

## రాష్ట్రంలో ముతకధాన్యం రవాణాపై ఆంక్షలులేవని అధికారుల ప్రకటన

హైదరాబాద్ ఫిబ్రవరి 12

రాష్ట్రంలో ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి గోధుమ లేదా ముతక ధాన్యాల రవాణాపై ఎలాంటి ఆంక్షలు లేవని, ఈ విషయంలో ఎవరి అనుమతి కోరకుండానే రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి నా పై ధాన్యాలను తీసుకు వెళ్ళవచ్చునని రెవిన్యూబోర్డు (పౌర సరఫరాల విభాగం) అధికారులు నేడొక ప్రకటనలో స్పష్టం చేశారు

గోధుమలు లేదా ముతక ధాన్యాలను రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు తరలించడానిక

## పంచాంగం

బుధవారం, ఫిబ్రవరి 13

స్వస్తిశ్రీ బాంధవనామ సంవత్సర మాఘ శుక్లపక్షపు మకరరాశియందు గం. 4.59 నిం॥ వరకు తదుపరి అశ్వని స్వాతి ఉదయం గం. 7.30 నిం॥ వరకు తర్వాత విశాఖ వర్జ్యం మధ్యాహ్నం గం 2.37 నిం॥ నుండి గం. 3.20 నిం॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా శుభము

ఉదయము కొత్తబ్యాపారముల పారంభించుటకు పయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు స్త్రీకుమారులకు గృహ వసతియందు మార్పులకు శుభము

మధ్యాహ్న సాయం సమయములు శ్రీకారంగ సంబంధ విషయములకు బహిరంగ సభలకు శుభము

వ్యాపార రంగము:- వెండి బంగారముల యందు లాభదాయముగానుండును మూడు నూనె గింజలు, పత్తి, జనపనార, స్టాకులు షేర్ల ధర హెచ్చును.

# ఆంధ్రభూమి

బుధవారం, 13 ఫిబ్రవరి, 1974

## బడ్జెట్ రాబోయేముందు

సిగరెట్లనేవి జీవనావసర వస్తువుల పట్టికలోకివస్తాయా. లేక అవి విలాస పదార్థాలా అనే ధర్మ సూక్ష్మాన్ని ఎవరి అభిరుచుల్ని బట్టి వారు నిర్ణయించినా సిగరెట్లు తాగడం ఆరోగ్యానికి పరమ ప్రమాదకరం అనే శాస్త్రీయ నిర్ధారణకు మాత్రం తిరుగులేదు - అశాంతంలో నీటి మేనూలకాడ లేకపోయినా, బలాకాలు ఒకరకంగా తిరుగుతూ ఉంటే, గోదూళివేళ గాడిదలు చెవులు ఎత్తి పెట్టి విషాదంగా నడుస్తూఉంటే అవన్నీ వానపడే సూచనలుగా పూర్వకాలం గ్రామీణులు ముందుగా చెప్పగలిగేవారు:- నరుని సుఖదుఃఖములముందు, మరియూ బడ్జెట్ ఆగమనం ముందు కానవచ్చే సూచనలు కొన్ని ఉంటాయి- అడగడిలో భవళాంబుజాలవంటి సిగరెట్లు అదృశ్యమౌతున్నాయంటే లేదా బాదిధర తారాజువ్వలవలెపైపైకి ఎగుస్తున్నాయంటే కేంద్రబడ్జెట్ రాబోతున్నదని కచ్చితంగా ధూమపానప్రియులు గ్రహించవలెను:- ఫిబ్రవరి ఆఖరుతేదీ నాటి పొయంత్రం, కేంద్రఆర్థిక మంత్రి లోక్‌సభలో లేచినిలబడి నూతనార్థిక సంవత్సరపుబడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులకు సమర్పిస్తారు:- జనవరినుండే విపణి వీధిలో సిగరెట్లులేచినిలబడి తెర వెనక్కు గునగునా నడిచిపోవడం ప్రారంభిస్తాయి:- అసలే అవి విలాస వస్తువులు:-అందువలన వాటి ధరలు మరీ విలాసవంతంగా తయారవుతాయి:- బడ్జెట్ రాబోతున్నదని ఓం ప్రథమం భాసన పసిగట్టేవి సిగరెట్లు మాత్రమే:- రెండింటికి ఏదో పురావేళకఉన్నల అనుబంధం ఉండితీరాలి:- వ్యసన విసర్జనకు ధూమపాన ప్రియులకు జనవరి, ఫిబ్రవరి మాసాలు అమోఘమైన పుణ్యకాలం:- ఐతేనేమి జీవితాలే క్షణభంగురం, "త్వమేవ అగ్నీ" అంటూ ఒకనాడు పంచభూతాలలో కలసిపోతాయి- సిగరెట్టు కూడా "త్వమేవ అగ్నీ" లాంటిదే:- ఐతే కొన్ని క్షణాల మాధుర్యాన్ని ఇస్తుంది:- నశ్వర జీవితంలో అలాంటి మధుర క్షణాలను ఎందుకు వదులుకోవాలి: ఫిబ్రవరి నెల ధూమపాన ప్రియులకూ సెలవివరి తిథి జాతీయ ఆరిక వ్యవస్థకూ అగ్ని పరీక్షవంటిది -1973-74 ఆర్థిక సంవత్సరపు సవరించిన అంచనాలనూ, 74-75 ప్రతిపాదనలనూ ఈనెలాఖరున, చలిగాలి వీచే సాయంత్రాన చవాన్‌గారు లోక్‌సభకు సమర్పిస్తారు:- ఆ సాయంత్రం పేదలూ, ధనికులూ అనే తారతమ్యం లేకుండా అందరి వెన్నెముకలలోనూ విద్యుత్తు ప్రవహిస్తుంది - ప్రతిసారీ సిగరెట్లధర పెరగడం సంప్రదాయం

ఇంతా వేదివేదిధరలు పెంచడానికి మాన్యశ్రీ చవాన్‌గారు ఏకాంత మందిరంలో యోచిస్తున్నారోగాని బడ్జెట్ నిర్మాణంలో నిమగ్నమైనారన్నమాట యదార్థం:- క్రిందటి బడ్జెట్ సమర్పణ సాంధ్య సమయాన— అనగా 1973 ఫిబ్రవరి 26వ తేదీన శ్రీచవాన్‌గారు లోక్‌సభలో చెప్పిన మాటల్ని ప్రస్తుతం పునశ్చరణ చేసుకోవడం ఎందుకయినా పనికొస్తుంది.- బడ్జెట్ లోటు ఎనభైమూడుకోట్ల రూపాయలకంటె ఎట్టి పరిస్థితులలోనూ మించదన్నారు:- సంవత్సరం గిర్రున తిరిగి వచ్చింది;- 88 అంకె మించదనుకున్న లోటు కాస్తా 844 కోట్ల రూపాయలకు పెరిగి కూర్చుంది - అంతకు పైసా తగ్గడానికి వీలులేదని అభిజ్ఞులు లెక్కలువేసి చూపిస్తున్నారు - ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లోట్లను సైతం చేర్చితే 74-75 ఆర్థిక సంవత్సరంలో మొత్తం లోటు వెయ్యి కోట్ల రూపాయ లవుతుందని ధైర్యంగా హామీ ఇస్తున్నారు:- జాతి జనులందరూ గర్వపడి ఛాతీ విరుచుకోవాలి:- అంత భారీ యెత్తున ఉన్న లోటు బడ్జెట్‌తో గొప్ప వారూ ధైర్యవంతులు మాత్రమే జీవించగలరు:- ఇంతటితో ఒకభయం తీరిపోయింది:- ద్రవ్యోల్బణం ఎక్కడ తగ్గిపోతుందోననీ, ధరలు పడిపోతాయేమోననీ ఇకమీదట ఎవరూ దిగులు చెందనక్కరలేదు:- నోట్ల ముమ్మరం మరింత సజావుగా పెరుగుతుంది:- ధరలు ఇంకా నవనవోన్మేషంగా ఎదుగుతాయి — పారిశ్రామికరంగంలో మాంద్యం తొలగిపోతుందనే చింత తొలిగా అక్కరలేదు:- వ్యావసాయిక రంగం యథాప్రకారం సంక్షోభంగానే ఉంటుంది - 844 కోట్ల రూపాయల లోటును పూడ్చకుండా వదలివేయటం తుదికే వ్యవహారం కాదు గనుక చవాన్‌గారు ప్రత్యక్ష, పరోక్ష సుంకాలను పెంచకతప్పదు:- ప్రత్యక్ష సుంకాల బరువు తక్కువగా ఉంటుంది — ధనికుల మనస్సు నొప్పించరాదు గదా: పరోక్ష సుంకాల భారం దుర్భరంగా ఉంటుంది - సర్కారు వారికి డబ్బు అవసరం కదా? ఐతే ప్రభుత్వానికి చిన్ననిరాశ కలగవచ్చును:- ముడి పదార్థాలూ, విద్యుచ్ఛక్తి, చమురూ, బొగ్గూ ఇత్యాది వస్తుసముదాయానికి ఏర్పడిన తీవ్రమైన కొరతవల్ల పారిశ్రామికరంగం ఇంకా కొడిగట్టి పోయి దానినుండి ప్రభుత్వానికి వచ్చే పన్నులు తగ్గిపోవచ్చును - చవాన్‌గారు ఎన్నిగారడీలు చేసినా బడ్జెట్‌లో భారీ లోటుఉండి తీరుతుంది:- ఐదవ ప్రణాళికాకాలం మొదటి రెండు సంవత్సరాలలోనూ లోటు బడ్జెట్ విధానానికి కేంద్రం స్వస్తి చెప్పుతుందని క్రిందటి నవంబర్ లో ప్రణాళికమంత్రి శ్రీమాన్ ద్యారకా ప్రసాద్ ధార్ గారు హామీ ఇచ్చారు.

హామీ నిలబెట్టుకునే అవకాశం ఇవాళ ఎంతమాత్రమూ లేదు:- చవాన్‌గారు తిలకాష్ట మహిషబంధనంవంటి బడ్జెట్‌నుతయారు చేస్తూ ఉంటారు:- అందులో ప్రజాస్వామ్య సోషలిజాన్నీ, సాంఘిక న్యాయాన్నీ కొంతరంగరించినట్లు కనిపింపచేయాలి:- సంపదా, ఆదాయాల మధ్య నేడున్న హూతుకవ్యత్యాసాలను తొలగించడానికి యత్నించినట్లు భ్రమింపజేయాలి:- ఆయా రాష్ట్రాలలో— ముఖ్యంగా వెనుకబడినవాటిల్లో ఆదనపు పరిశ్రమలస్థాపనకోసం లాంఛనంగా నిధులు కేటాయించాలి.- ఇన్ని అవసరాల మధ్య ద్రవ్యోల్బణానికిగాని, అధిక ధరలకుగాని చికిత్సజరిగే అవకాశం లేదు:- పైగా, పాలకవర్గ ప్రతినిధులూ భారీ భూస్వాములూ, మిల్లర్లూ, వణిక్ ప్రముఖులూకలసి ఒకతూటుగా వ్యవహరిస్తున్నారు గనుక సామాన్యుడి మూపుమీద ఇంకా బరువుపడుతుంది.

# విజయవాడ-మద్రాసు రైలుమార్గం విద్యుదీకరణ 1977 నాటికి పూర్తి

## ఆర్థికచిక్కులవల్ల యేడాది ఆలస్యంకావచ్చునని దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ ప్రకటన

సికిందరాబాద్, ఫిబ్రవరి 12

దక్షిణ మధ్యరైల్వే కెందిన వినియోగదారుల సంప్రతింపుల సమావేశం నేడిక్కడ జరిగింది 1973వ సంవత్సరంలో రైల్వేలు 8,200 కోటి వ్యాగెన్లను రాదాన్ని పారంభించినట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి ఎన్ కౌల్ సమావేశంలో తెలియజేసారు ఫిబ్రవరి 27 నుండి సమ్మెలేయాలన్న నిర్ణయాన్ని అఖిల భారత రైల్వే సిబ్బంది సమాఖ్య మార్చుకొన్నందుకు ఆయన హర్షం ప్రకటించారు.

విజయవాడ-మద్రాసు రైలు మార్గం విద్యుదీకరణ పథకం అమలు జరుగుతున్నదని అయితే ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇది ముందు అనుకున్నట్లు 1976లో పూర్తి కాకపోవచ్చునని ఆయన మరో ఏడాది పట్టవచ్చునని ఆయన అన్నారు

ఐదవ పథకంలో దక్షిణ మధ్యరైల్వే పెట్టుబడి 170 కోట్ల వరకు ఉండవచ్చునని ఆయన పేర్కొన్నారు

విజయవాడలో 15 కోటితో నిర్మిస్తున్న వ్యాగన్ రిపేరింగ్ వర్క్‌షాపుపని పారంభమైనదని దీనిలో 3 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు.

కోటి 72 లక్షలతో కాజీపేటలో నిర్మిస్తున్న డీసిల్ లోక్ షెడ్ పూర్తి కావస్తున్నదని ఆయన తెలిపారు

## చక్కెరఫ్యాక్టరీయంత్రాలు సహకార రంగంలో తయారీ ఆవశ్యకత

### కేంద్ర మంత్రి షిండె వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 12

ఇంజనీరింగు జాతీయ సహకార సంఘ సహకారులకు ఇటీవల ఇక్కడ పారంభించిన కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ పి షిండే దేశంలో మొత్తం చక్కెర ఉత్పత్తిలో దాదాపు 40శాతం సహకార రంగంలో ఉత్పత్తి అవుతున్నదనీ, సహకార సంఘాలు అభివృద్ధిచెందడం ఆరంభమై కొద్ది కాలమే అయిన దృష్ట్యా ఇది మనవిజయంగా పరిగణించవచ్చునని చెప్పారు.

సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీయంత్రాలు, యంత్ర పరికరాలు తయారు చేసే కర్మాగారం స్థాపించవలసిన అవసరం ఉన్నదనీ ఇది జరిగితే సహకార రంగంలో స్థాపించే చక్కెర ఫ్యాక్టరీలకు యంత్రాలు వెంటనే సరఫరా చెయ్యగల్గుతుందనీ షిండే అన్నారు

## రైల్వేబోర్డుసభ్యుడు వారియర్ నగరానికిరాక

హైదరాబాద్, ఫిబ్రవరి 12

దక్షిణ మధ్యరైల్వే ప్రధాన కార్యాలయం సందర్శనకై రైల్వేబోర్డు సిబ్బంది విభాగం) సభ్యుడు శ్రీ జి పి వారియర్ నిన్న నగరానికి వచ్చారు

దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎన్. కౌల్‌తోను, వివిధ శాఖాధిపతులతోను శ్రీ వారియర్ చర్చలు జరిపారు ఆ తర్వాత రైల్వే మజ్దూర్ యూనియన్ రైల్వే ఉద్యోగుల సంఘ ప్రతినిధులను కలుసుకున్నారు.

## మదర్ థెరెసా విజయవాడ రాక

విజయవాడ, ఫిబ్రవరి 12

"కామెరోహూడా తెలియక, దిక్కుతోక, కనకట్టా ఏరులో తిరుగాడుతుండే అంగవికలురకు ఒక ఆశ్రయం కల్పించే కృషితో 30 సంవత్సరాల కితం నాటిన విత్తనాన్ని అటువంటి అనాథలసేవకు అంకితం చేసుకున్నాను" అని మదర్ థెరెసా నేడు ఇక్కడ "ఆంధ్రభూమి" విలేకరితోమాట్లాడుతూ అన్నారు. నిజమైనటువంటి తెలుని దీరకట్టి ఎంతో నిరాడంబరంగా కనిపించే మదర్ థెరెసా రోమన్ కాథలిక్ మిషన్, స్కూలువద్ద ప్రార్థన సమావేశానికి హాజరైనారు. అనాథాశ్రమంలో చేరిన దిక్కులేని బాలలను సాక్షాత్తు పరమాత్మ స్వరూపాలుగా భావిస్తున్నానని ఆమె అన్నారు

కాథలిక్ మత పదారనంసలు దేశంలో 44 ఆశ్రమాలను నిర్వహిస్తున్నాయనీ, వీటిలో అధికభాగం పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్నాయనీ ఆమె అన్నారు. వేలాది మంది ఇళ్లకలేకుండా 46 వేల మంది కుష్ఠురోగులకు కూడా ఈ సంస్థలు ఆశ్రయం ఇచ్చాయని ఆమె చెప్పారు.

తమ సంస్థలు మత పదారం కంటే పేదలూ, అనాథసేవకే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నాయని ఆమెఅన్నారు

## ఆర్. టి. సి. అప్రెంటిస్ డ్రైవర్లకు కూడా కొత్త జీతాలు ఇవ్వాలని తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

ఆర్ టి సి అప్రెంటిస్ డ్రైవర్లకు, కండక్టర్లకు నవరించిన వేతనాల స్కేళ్ళను వర్తింపజేయరాదని ఆర్. టి సి యాజమాన్యం గైకొన్న నిర్ణయం తెలంగాణా హైకోర్టు తీర్పు రద్దుచేసింది ఏ పి ఎన్.ఆర్.టి సి మజ్దూర్ యూనియన్ పిటిషనులపై జస్టిస్ మదన్ మోహన్ పుంజ్ ఒక తీర్పు వెలువరించారు.

ఈ సిబ్బందికి వేతనాల బకాయిలను వెంటనే చెల్లించాలని తీర్పు ఆర్. టి సి యాజమాన్యాన్ని ఆదేశించినదని కూడా ఆ ప్రకటనలో తెలియజేసారు

దీని ప్రకారం అప్రెంటిస్ డ్రైవర్లు, కండక్టర్లకు 1970 మే నుండి బకాయిలు లభిస్తాయి

## రేపు శోభన్‌బాబు నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 12

ఆంధ్రప్రదేశ్ సినిగోయర్స్ అసోసియేషన్‌వారు కొత్త సభ్యుల చేర్పుచేసే కార్యక్రమంలో భాగంగానిర్వహిస్తున్న 'బాలాజీ తారా' 'ఖైదీబాబాయ్' సినియర్‌షోలోపాల్గొనడానికి కథానాయకుడు శ్రీశోభన్‌బాబు 14వ తేదీన నగరానికి వస్తున్నారని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. కిషన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## గుంటూరు జిల్లాలో పత్తి ఉత్పత్తి హెచ్చింపునకు విస్తృతావకాశాలు

### పత్తి అభివృద్ధి మండలి అధ్యక్షుని ప్రకటన

విజయవాడ ఫిబ్రవరి 12 (పిటిఐ)

గుంటూరుజిల్లాలో పొడుగుపింజ పత్తి ఉత్పత్తి హెచ్చింపునకు ఎరువులు క్రిమిసంహారక ఔషధాలు మున్నగువాటిని అధికంగా సరఫరా చేయాలని భారత పత్తి అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ కె ఎల్ పాటిల్‌ను గుంటూరు జిల్లా ప్రత్తి ఉత్పత్తిదారులు అభ్యర్థించారు

గుంటూరులో ఒక పత్తి పరిశోధనా కేంద్రాన్ని స్థాపించాలని ఆంధ్రప్రదేశ్ పత్తిమిల్లర్ల సంఘం శ్రీ పాటిల్‌కు సమర్పించిన ఒక మెమొరాండంలో అభ్యర్థించింది

పొడుగు పింజపత్తి ఉత్పత్తికి గుంటూరు జిల్లా రైతులు చేస్తున్న యత్నాలు తనకు సంతృప్తికలిగించాయని శ్రీపాటిల్ అన్నారు.

ఈ పొడవు రైతులకు తగిన పోత్సాహం, సహాయం అందజేసే కొద్దికాలంలోనే దేశం పత్తి ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధిస్తుందని, దిగుమతులపై ఆధారపడవలసి ఉండదని తాను భావిస్తున్నానని ఆయన తెలిపారు.

ఎరువులు, క్రిమిసంహారక ఔషధాల సరఫరా గురించి తాను త్వరలోనే ఢిల్లీలో అధికారులతో చర్చిస్తానని ఆయనతెలిపారు.

# విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణకు ప్రభుత్వ సంకల్పం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12

విశ్వవిద్యాలయాల సెనెట్‌లలో విద్యార్థులకు ప్రాతినిధ్యాన్ని కల్పించడానికి విశ్వవిద్యాలయాల చట్టాన్ని సవరించే బిల్లును విధానసభ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టుతారు

ఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాలవిద్యార్థుల సంఘ అధ్యక్షులు ఎం. వెంకయ్య నాయుడుకు ముఖ్యమంత్రి జె వెంగళరావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారని ఆయన తెలిపారు

ఈ విద్యార్థినాయకుడు ముఖ్యమంత్రికి అందజేసిన విజ్ఞాపన పత్రంలో, విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో విద్యార్థులు పాలొనాలనే సూత్రాన్ని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కూడా అంగీకరించిందని మన రాష్ట్రంలోని ఉస్మానియా వేంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాలయాల సెనెట్లుగూడా ఈ సందర్భంగా తీర్మానాలు చేశాయని తెలియజేశారు

విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ మొత్తాలు డిగ్రీ స్థాయిలో ఎనిమిదివందల నుండి వెయ్యి రూపాయలవరకు యూనివర్సిటీ స్థాయిలో పన్నెండు వందల నుండి పదహేనువందల వరకు ఉండాలని మరొక మెమొరాండంలో ఈ విద్యార్థి నాయకుడు ముఖ్యమంత్రిని కోరారు.

ప్రస్తుతం డిగ్రీస్థాయిలో నాలుగువందల నుండి ఎనిమిదివందలవరకు, విశ్వవిద్యాలయ స్థాయిలో ఐదు వందల నుండి ఏడువందల వరకు ఇస్తున్నారు. పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుంటే ప్రస్తుతం ఇచ్చే స్కాలర్‌షిప్ మొత్తాలు బాగా స్వల్పమని వెంకయ్యనాయుడు సూచించారు

కనీసం ఎనిమిది శాతం మార్కులు తెచ్చుకున్నవారికే అర్హతగల వెనుకబడిన విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను ఇస్తున్నారని ఈ విధంగా ఇవ్వడం మూల ఉద్దేశానికే భంగం కలిగిస్తున్నదని సాధారణ సమ్పుడి ఆరు వందల రూపాయలలోపు ఆదాయంకల ఇటువంటి విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను ఇవ్వాలని ఆయన కోరారు

## భారతీయ విద్యార్థులకు బెల్జియం స్కాలర్ షిప్‌లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (పిటిఐ)

భారతీయ విద్యార్థులకు బెల్జియం ఇచ్చే స్కాలర్ షిప్‌లను ఎనిమిది నుండి ఈ ఏడాది పదిహేనుకు పెంచుతారని బెల్జియం రాయబారి నేడిక్కడ తెలియజేసారు

## గణిత శాస్త్రంలో పోటీ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

గణితంలో విద్యార్థుల ప్రతిభను పసిగట్టే ప్రాముఖ్యం సంపాదించుకొనేటట్టు వారికి తోడ్పడే ఉద్దేశంతో గణిత శాస్త్రంలో పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్టు గణితం బోధించే ఉపాధ్యాయుల ఆంధ్రప్రదేశ్ సంఘం ప్రకటించింది

సంఘాధ్యక్షుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగం ప్రధాన బాధ్యుడు అయిన డాక్టర్ అపర్ అహ్మద్ జారీ చేసిన ప్రతిభా ప్రకటనలో, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోని ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీల విద్యార్థులకు పోటీపరీక్షలు రెండు స్థాయిలలో జరుగుతాయని తెలిపారు పరీక్షలు మార్చి 2వ తేదీ శనివారంనాడు జరుగుతాయి

జూనియర్‌స్థాయిలో జరిపే పోటీపరీక్షకు ఎస్ ఎస్.సి లేదా 10వ తరగతి లేదా దానికి సమానమైన తరగతి చదివే విద్యార్థులు హాజరు కావచ్చును.

సీనియర్‌స్థాయి పరీక్షకు ఇంటర్మీడియేట్ లేదా 11వ తరగతి లేదా దానికి సమానమైన తరగతి విద్యార్థులు హాజరు కావచ్చును

ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ హిందీ ఏ భాషలోనైనా పరీక్ష వ్రాయవచ్చును. పరీక్షకు హాజరు కావదలచిన అభ్యర్థులు రెండు రూపాయల ప్రవేశ రుసుము చెలించాలి

పోటీ పరీక్షలో మొదట ఒకటి స్థానాలలో ఉత్తీర్ణులైన వారికి ప్రత్యేక బహుమతులు, నిర్ణీత స్థాయి వరకు మార్కులు వచ్చిన వారికి యోగ్యతా పత్రాలు ఇస్తారు.

పోటీపరీక్షలకు హాజరు కావదలిన విద్యార్థులు ప్రవేశ రుసుమును నిర్ణీత ఫారములో దరఖాస్తును తమ పాఠశాల లేక జూనియర్ కాలేజి ద్వారా క్రింద తెలిపిన చిరునామాకు ఈ నెల 10 వ తేదీలోగా అందేటట్టు పంపాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు కార్యదర్శి, గణితం బోధించే ఉపాధ్యాయుల ఆంధ్ర ప్రదేశ్ సంఘం, 5-9-884 గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్,

## మార్చి 1, 2 తేదీలలో జిల్లా కలెక్టర్ల సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12

మన రాష్ట్రంలోని 21 జిల్లా కలెక్టర్ల సమావేశం వచ్చే నెల ఒకటి, రెండు తేదీలలో ఇక్కడజరుగుతుందని ముఖ్యమంత్రి జె. వెంగళరావు నేడు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితి సివిల్ సరఫరా, పరిపాలనా వ్యవహారాలు వివిధ పథకాల అమలు ఆహార పదార్థాలు సూనె కత్తి నిరోధానికి తీసుకొనవలసిన చర్యలను చర్చించుతారు.

కలెక్టర్ల సమావేశంతో పాటు జిల్లా పరిషత్తుల చైర్మెన్‌ల సమావేశం మార్చి 3వ తేదీన జరుగుతుంది.

## ప్రిన్సిపాళ్ళను నిర్లక్ష్యం చేస్తూ విద్యాశాఖ ఉన్నత పదవుల భర్తీ

### మంత్రి ఎమ్ వి కృష్ణారావుకు కాలేజీ టీచర్ల ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

విద్యాశాఖలో గ్రేడ్ 8 అయింట్ డైరెక్టర్ల పదవులకు పాలనాశాఖలోని సిబ్బందినే నియమించారని, ఈ విషయంలో ఎంతో ఎక్కువ సీనియారిటీ ఉన్న శాఖాంతర్గత ప్రిన్సిపాళ్ళను నిర్లక్ష్యం చేయడం జరిగినదని ప్రభుత్వ కాలేజీ గెజిటెడ్ టీచర్ సంఘం రాష్ట్ర విద్యామంత్రి శ్రీమండలి వెంకట కృష్ణారావుకు విన్నవించింది

సంఘ ప్రతినిధివర్గం ఒకటి మంత్రిని నిన్న కలిసి, విద్యాశాఖ నిబంధనలలోగల లోపాలను ఆయన దృష్టికి తీసుకువచ్చినది

తమిళనాడు ప్రభుత్వం మాదిరిగానే రాష్ట్రంలో పి హెచ్ డి పట్టాలు పొందిన కాలేజీ టీచర్లను అదనపు మొత్తాలను ఇచ్చే పొకార్యం కల్పించాలని ఈ ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసినది

గెజిటెడ్ అధికారులు తమ స్వంత జిల్లాలో పనిచేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వు నుండి కాలేజీ టీచర్లను ప్రిన్సిపాళ్ళను మినహాయించాలని కూడా ఈ ప్రతినిధివర్గం అభ్యర్థించినది

## వేరుసెనగ నూనెనుక త్రి చేసిన వర్తకుల అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 12 (పిటిఐ)

వేరుసెనగనూనెను కలిపినట్లు వేరుపెట్టి కృష్ణాజిల్లా ఉగ్గయ్యపేటలోని మిల్లు యజమాని పమిశ్ వేరుసెగనూనె వ్యాపారి అయిన దోదరపుగ రామగోవిందును, విజయవాడలోని మరోవ్యాపారి జాగంటి వెంకటేశ్వర్లునూ నిన్న ఆంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టు చేసారు

వారిని రాజమండ్రి సెంట్రల్ జైలులకు పంపుతున్నారు.

రాజమండ్రిలోను అరెస్టు చేయగానే ఉగ్గయ్యపేటలోని నూనెవర్తకులు నిన్న హర్తాల్ జరిపారు పట్టణంలో ఉద్రిక్తతావాతావరణం నెలకొనడంతో, దుకాణాలు తమ షెల్టాలు నిషేధాజ్ఞలు జారీచేసారు

అదేవేళలో గుంటూరులోకూడా నిన్న ఇద్దరు వేరుసెనగనూనెవర్తకులను భద్రతా చట్టంక్రింద అరెస్టు చేసారు

## పోలీసులతో గిరిజనుల సంఘర్షణలో ఇద్దరి మృతి

గౌహతి, ఫిబ్రవరి 12 (పిటిఐ)

మేఘాలయకు సరిహద్దులోనున్న గోయల్పారా శిబిరాలో గారో కొండల ప్రాంతానికి చెందిన గిరిజనుల బృందం పోలీసులతో సంఘర్షణకు తలపడిన సందర్భంలో ఒక పోలీసుతో సహా ఇద్దరుమృతిచెందారు మరి అనేకమంది గాయపడినారు

గోయల్పారా జిల్లాలోని కొన్ని ప్రాంతాలను మేఘాలయలో కలపాలని కోరుతూ ఈ గిరిజనులు సబ్‌డివిజనల్ ఆఫీసరు కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపిన అనంతరం ఈ సంఘర్షణ జరిగినది. ప్రదర్శన అనంతరం కొందరు ప్రదర్శకులు ఉద్రిక్తులై పోలీసులపై దాడి జరపగా పోలీసులు వారిని చెదరగొట్టేందుకు కాల్పులు జరిపారు.

ఈ సందర్భంలో పలువురిని అరెస్టు చేసారు.

# ఇంటర్ పాఠ్యాంశాల నుండిజనరల్ మ్యాత్స్, బయాలజీ తొలగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

ఇంటర్మీడియేట్ పాఠ్యాంశాలలోచేర్చిన జనరల్ మ్యాత్స్, జనరల్ బయాలజీ విషయాలను వెంటనే ఉపసంహరించుకుంటున్నారు.

ఇంటర్మీడియేట్ బోరు అధ్యక్షుడు, విద్యామంత్రి అయిన శ్రీ మండలి వెంకట కృష్ణారావు, రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టర్ ఇంటర్మీడియెట్‌బోరు కార్యదర్శితో నేడిక్కడ చర్చలు జరిపిన మీదటే పై విషయాల ఉపసంహరణకు నిర్ణయం గైకొన్నారు. రాష్ట్రంలోని వివిధ పాఠశాలలనుండివచ్చిన యాభైమంది విద్యార్థి ప్రతినిధులు కూడా చర్చలకు హాజరయ్యారు

ఈ రెండు విషయాలు ఉపసంహరణకై ఇంటర్మీడియెట్ విద్యార్థులు గత కొంతకాలంగా రాష్ట్రవ్యాపకంగా ఆందోళన సాగిస్తున్న విషయం పాఠకులకు ఎరిగినదే

ఆందోళన విరమణకై

### విద్యార్థి నాయకుల విజ్ఞప్తి

ఇంటర్మీడియేట్ పాఠ్యాంశాలనుండి జనరల్ బయాలజీ జనరల్‌మ్యాత్స్ విషయాల ఉపసంహరణకుఅంగీకరించినందుకు రాష్ట్రజూనియర్ కళాశాలల విద్యార్థుల కార్యాచరణ సమితి నేడొక పత్రికలలో విద్యామంత్రి శ్రీ ఎం. వి కృష్ణారావును అభినందించినది

పై కోర్కెల సాధనకై ఈ నెల 14న నిరవధిక సమ్మె ప్రారంభించాలని ఇటీవల విజయవాడలో జరిగిన ఇంటర్ విద్యార్థుల రాష్ట్రస్థాయి సదస్సులో పిలుపునిచ్చారు కోర్కెలు నెరవేరినందువల ఇక ఈ నెల 14న సమ్మె ప్రారంభించవలసిన అవసరం లేదు కాబట్టి ఆందోళన విరమించి వెంటనే తరగతులకు హాజరు కావలసిందిగా కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీయుతులు టి. లక్ష్మీ నారాయణ (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం) ఎ జయప్రకాశ్ (ఉస్మానియా యూనివర్సిటీ)ఎం పట్టపతి(ఆంధ్రా విశ్వవిద్యాలయం) ఇంటర్మీడియేట్ విద్యార్థులకు విజ్ఞప్తి చేసారు

ఇంటర్ విద్యార్థుల కోర్కెలుమన్నించి, జనరల్ మ్యాత్స్ జనరల్ బయాలజీ విషయాల ఉపసంహరణకు నిర్ణయం గైకొన్నందుకు తెలంగాణా విద్యార్థి సమితి అధ్యక్షుడు శ్రీ జలీల్‌పాషా నేడొక ప్రకటనలో విద్యామంత్రి శ్రీ ఎం వి కృష్ణారావును అభినందించారు.

ఈ నెల 14న నాంపల్లి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు దానిలో విద్యామంత్రి పాల్గొంటారని బోధనేతర బృందం ప్రకటనలో తెలిపారు.

## "యువభారతి" కార్యవర్గం

సికిందరాబాద్ ఫిబ్రవరి 12

"యువభారతి" నామాంకిత సాంస్కృతిక సంస్థ సభ్యులు ఇటీవల సమావేశమై 1974 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు

అధ్యక్షుడు: శ్రీ ఇందెంద కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు. శ్రీయుతులు ఎస్. పాండురంగారెడ్డి సి ఎల్ నర్సింహారావు, కోశాధికారి: శ్రీ వి విశ్వనాథం కార్యదర్శి: శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు డి ఎల్ ఎన్. ప్రసాద్, ఎ ఎస్ పురుషోత్తమరావు.

సభ్యులు: శ్రీయుతులు తిరుమల శ్రీనివాసాచార్యులు టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎస్ రమణమ్ కుమార్, ఎ. నాగేశ్వరరావు, ఎస్. ఎస్. ప్రసాద్.

## టెక్స్‌బుక్ ప్రెస్ సిబ్బంది సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయం సిబ్బంది సంఘం టెక్స్‌బుక్ ప్రెస్ శాఖ ఎన్నికలు నేడిక్కడ జరిగాయి. ఈ క్రింది వారు ఎన్నికైనారు

అధ్యక్షుడు శ్రీ కె ఎల్ మహేంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీ పి రాజేశ్వర్, కార్యదర్శి శ్రీ సి మలేశం, కోశాధికారి శ్రీ పి.శంకర్, సంయ

నవజీవనం
నవ్యోత్సాహాన్ని
పొందుటకు
డా॥ కె.
ఎం.బి. చౌదరి
(గవర్నమెంటు
రిజిస్టర్డు)
సం॥ పరించండి
సమయాలు:
ఉ॥ 8 గంటలనుండి రా॥ 9 గంటలవరకు
రాయల్ డిస్పెన్సరి
నవరంగ్ టాకీస్ ఎదుట
కాంబాగ్ రోడ్, హైదరాబాదు.


# వ్యావహారికభాషోద్యమం నికిపునాది వేసిన గిడుగు మానవతా వాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 12

అత్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యాన గిడుగు రామమూర్తి జన్మదినోత్సవం శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో సోమవారం జరిగింది.

ప్రముఖ భాషా శాస్త్రజ్ఞులు ప్రొఫెసర్ కె. దివాకర్ కృష్ణమూర్తి, డాక్టర్ బేతవోలు రామారావు, డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ తదితరులతో సభలో పాల్గొన్నారు. సభకు శ్రీ దాశరథి రంగాచార్య అధ్యక్షత వహించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పట్టాభి ప్రసాద్ మొదట సభికులకు స్వాగతం పలుకుతూ గిడుగు ఉద్యమం వలవలనం కాలాలందే విశ్వవిద్యాలయాలలో వ్యవహారిక భాషను ప్రవేశపెట్టాలి. దానికి అనుకూలంగా విశ్వవిద్యాలయాలు ఆధునిక సాహిత్యానికి ప్రాముఖ్యతనివ్వాలి. విద్యార్థులు రోజువారీ జీవితంలో వాడే భాషకు విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలలో వికృత భాషకు తేడా మన అంతరమున్నదనీ, ఈ గాంధీకపుబూజును దులిపి, అన్ని స్థాయిలలో వాడుక భాషను ప్రవేశపెడినప్పుడే విద్యార్థిలో భావ వ్యక్తీకరణ స్పష్టత అలవడుతుందని అన్నారు.

సభా పాల్గొనడములో శ్రీ దాశరథి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాధికారులు సనాతన సంకుచితత్వాన్ని, గాంధీక భాషా వాదులు తెలివినుక ఇంకా పన్నుతున్నారు అటలను తీవ్రంగా నిరసించారు.

మతమందులాంటి బాధపడు పాఠ్యాంశాలను పాఠ్యపుస్తకాలలో చేర్చి విద్యార్థుల సృజనాత్మక శక్తిని, మాతృభాష పట్ల అభిమానాన్ని పూడ్చిపెడుతున్నారు. ఇటువంటి సనాతన స్వార్థపరశక్తులను ఓడించాలని శ్రీ దాశరథి అన్నారు.

డాక్టర్ బేతవోలు రామారావు గిడుగు వ్యక్తిత్వం గిడుగు మానవతా దృక్పథాన్ని గురించి వివరించారు. గిడుగు వాడుక భాష గురించి పోరాడినా మరొక సాంఘిక కార్యక్రమం చేపట్టినా ఉమ్మడి విధానంలోని పండితుల భాండాలను ఎదుర్కొన్నా దీనంతటకు గిడుగులోని మానవతా వాదమే కారణం. అన్నివృత్తుల తొంగి పోవాలని, అందరి ఆరోగ్యం బాగుపడాలని మొదలైన మానవతావాద లక్షణాలే ఆయన కార్యక్రమాల వెనుకనున్న ప్రేరణలు. నవలల కోసం బడిపిలిచేటప్పుడు తులసి తెలుగు ఇనస్పెక్టర్లు వాడితగిలికి నిరాకరిస్తే తానే తనిఖీ చేయడం వారితో సహపంక్తి భోజనాలు జరపడం, వాడుక భాషకై జీవితమంతా పోరాడడం, గొడవలకోసం కలహాలలో పడువైన బాలవితంతువునకు తాళి కట్టడాదాగా ఉండటం మొదలైన సాంఘిక కార్యక్రమాలు, మానవతా వైఖరిని తెలుపుతున్నాయి. తెలుగులో సర్వ విశ్వతీకరణ సూత్రాన్ని సెరం మొదట కనుగొన్నవారిని రచనలలో తెలుగును రాసింది మొదట గిడుగువారేనని శ్రీ బేతవారి రామారావు వివరించారు.

డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ సంగ్రహించిన బాలవ్యాకరణం తెలుగు భాషకు తెచ్చి పెట్టిన అనర్ఘాలను చూడలేని వ్యవహారిక భాషోద్యమాన్ని గిడుగు మొదలు పారంపర్యంగా వారు చెప్పారు అది ఈనాటికి పూర్తిగా ఫలవంతం కాలేదు శివకళలు మొదలైన వారు దేశ కవితా మార్గాన్ని అవరోధించినా వారు పూర్తిగా తమ ఆశయాలను అవరణలో చూపలేక పోవడంవల్ల సహజంగా వారి ఉద్యమం దెబ్బతిన్నది అయితే పూర్తిగా సరియైన అవగాహనతో గిడుగువాదం నుండే వ్యవహారిక భాషావాదం ఒక ఉద్యమ రూపం తీసుకొన్నది. ఈ ఉద్యమం పూర్తిగా ఫలించడానికి విద్యార్థులు నడుము కట్టాలి. అని ఆయన అన్నారు.

పొఫెసర్ ఐ. దివాకర్ కృష్ణమూర్తి తన ఉపన్యాసంలో గిడుగువాదం ఉద్యమంగా వున్నప్పుడు వాడుక భాషలో మాండలిక భాషలో సాహిత్యం లేకపోవడం, వాడుక లోటుగా పుండేది కాని ఈ నాడు వాడుక భాషలో విశేషంగా సాహిత్యం రావడం, రేడియోలో, పత్రికలో, సినిమాల్లో, కృత్రిమ భాష లేక నిండిపోవడంతో పరిస్థితి మారింది. ఏ భాషాదనులైనా విద్యార్థులను ఈ పలుకుబడి నుంచి తప్పి చలేరు పలుకు వ్యవహారిక సాంప్రదాయంలోను శిలా శాసనాల్లోను, అనంతమైన జానపద పారస్యతంలోను, పలుకు వాడుక భాష స్థిర పడుతుంది. ఇటువంటి చూపు సాంప్రదాయం గాంధీక భాషా వాదానికి ఏదాడు లేదు. నన్నయాదుల గాంధీకమైనా అందరి వ్యవహారికానికి దగ్గరైనది కాదు" అని శ్రీ కె. వరదాచార్య అన్నారు.

గిడుగువారి తుది ఉపన్యాసం "తుది విన్నపం" లోని కొన్ని ముఖ్య భాగాలను శ్రీ కాచినేని రామారావు చదివి వివరించారు

కార్యదర్శి శ్రీ జి. వి. రమణారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

## జగిత్యాల పురపాలక సంఘం
### ప్రకటన

నెం 12/ADVT/72-D తేది 31-1-1974

ప్రజలు తెలుసుకొనుటకుగాను, బహిరంగముగా తెలియజేయడము యేమనగా ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టము 1965 యొక్క సెక్షన్ 88 క్రింద జగిత్యాల పురపాలక సంఘం తన తీర్మానము నెం. 16/78 తేదీ 27-4-1978 ద్వారా మున్సిపాలిటీ చట్టము 1965, సెక్షన్ 81 క్రింద (సెక్షన్ 114తో కలిపి చదువుము) కోరబడిన విధముగా ప్రకటన పన్ను విధించుటకు ప్రతిపాదించినది. చట్టము యొక్క సెక్షన్ 81 (2) క్రింద గల మొదటి సదుపాయము సానికముగాను మరియు "అంధ్రభూమి" దినపత్రిక తేది 27-12-1978 ద్వారాను పురపాలకసంఘం తన ఉద్దేశమును తెలుపుచు ఏవైన అక్షేపణలు ఉన్నయెడల ప్రకటన తేది నుండి ఒక నెల (30దినములలో) రోజుల లోపల పురపాలక సంఘముయొక్క పరిశీలన కొరకు తెలుపకోరుతూ మొదటి ప్రకటించబడినది. ఎటి అక్షేపణలు రానందున పురపాలక సంఘం తన తీర్మానము నెం 47 తేది 30-1-74 ద్వారా తేది 1-4-1978 నుండి ప్రకటన పన్ను విధింపు తిరిగి ఇతర ప్రకటన అడుగునంతవరకు అనుబంధము షెడ్యూలులో తోడింపబడిన రేట్ల వివరము ప్రకారము అమలులోకి వచ్చునట్లుగా తీర్మానించినది. ప్రకటన పన్ను విధింపుయొక్క మంజూరి ప్రభుత్వము నుండి జి. ఓ. యమ్. ఎస్ నెం. 451 యం. ఎ. తేది 28-10-1978 ద్వారా లభించినది.

### అనుబంధము (షెడ్యూలు)

| క్రమ నెం. | వివరములు | పన్నురేటు విధింపు |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1. | భూమి మీద, ఇండ్లు భవనముల మీద బోర్డులమీద ప్రేమ పెన స్తంభముల మీద దీపాలంకరణ కాని ప్రకటనలు | పై |
| | (ఎ) ఒక చ. మీటర్ పరిమాణము లోపున | 6.00 |
| | (బి) ఒక చ. మీటర్ మించి 2½ చ. మీ. పరిమాణము లోపున | 9.00 |
| | (సి) ప్రతి అదనపు 2½ చ. మీ అందలి భాగమునకు గాని | 9.00 |
| 2. | ఎద్దులతో గుర్రాలతో లేక ఏ ఇతర జంతువులతో లాగబడే వాహనములమీద లేక మనుష్యులచే మోసెక్కు మరియు ఏ ఇతర వాహనములచే కాక టాము కారుచే మోయబడు దీపాలంకరణ కాని ప్రకటనలకు | |
| | (ఎ) 5 చ. మీటర్ పరిమాణము లోపున | 55.00 |
| | (బి) ప్రతి అదనపు 5 చ. మీ లేక అంతకు తక్కువ | 55.00 |
| 3. | వాహనములచే మోయబడు దీపాలంకరణగల ప్రకటన బోర్డులకు | |
| | (ఎ) 5 చ. మీటరు వరకు | 60.00 |
| | (బి) ప్రతి అదనపు 5 చ. మీ. లేక అంతకు తక్కువ | 60.00 |
| 4. | ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణ కాని ప్రకటన బోర్డులకు. | |
| | (ఎ) ఒక చ. మీటరు విస్తీర్ణము మించిన ప్రతి ఒక్క బోర్డుకు | 9.00 |
| | (బి) ఒక చ. మీ. మించి 2.50 చ. మీ. వి స్తీర్ణము లోపుల ప్రతి ఒక బోర్డుకు | 15.00 |
| | (సి) ప్రతి ఒక బోర్డునకు అదనపు ఒక చ. మీ లేక అందలి భాగమునకు | 6.00 |
| 5. | ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణ గల ప్రకటన బోర్డులకు | |
| | (ఎ) ఒక చ. మీ విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు | 12-00 |
| | (బి) ఒక చ. మీ విస్తీర్ణము మించి 2½ చ. మీ. విస్తీర్ణం గల ప్రతి ఒక బోర్డునకు | 18-00 |
| | (సి) ప్రతి అదనపు ఒక చ. మీ. లేక అందలి భాగమునకు | 12-00 |
| 6. | భూమిమీద, ఇండ్లు భవనముల మీద, ప్రేమలపైన బోర్డుల మీద గోడలమీద స్తంభములమీద కర్రదుములు వగైరాల మీద దీపాలంకరణ గల ప్రకటనలు. | |
| | ఎ) 0.20 చ. మీ. పరిమాణము లోపున | 6-00 |
| | బి) 0.20 చ. మీ మించి 0.50 చ. మీ. పరిమాణము లోపున | 15-00 |
| | సి) 0.50 చ. మీ. మించి 2.50 చ. మీ. పరిమాణము లోపున | 18-00 |
| | డి) ప్రతి అదనపు 2.50 చ. మీ లేక అందలి భాగమునకు | 18-00 |
| 7 | పబ్లిక్ ప్రదేశములలో లాంతరుస్టయిడ్స్ ద్వారా గాని ఆ మాదిరి ఏ ఇతర పాదనములవలనగాని, ప్రజలకు తెరపి ప్రదర్శించబడు ప్రకటనలకు. | |
| | ఎ) 0.50 చ. మీ. పరిమాణము లోపున | 88-00 |
| | బి) 0.50 చ. మీ. మించి 2.50 చ.మీ. పరిమాణము లోపున | 88-00 |
| | సి) ప్రతి అదనపు 2.50 చ. మీ. లేక అందలి భాగమునకు | 88-00 |
| 7. ఎ. | సినిమా తెరమీద ప్రదర్శించు | |
| | 1) స్లయిడ్ (సాధారణమైన లేదా రంగు) స్లయిడు ఒక్కంటికి | 27.00 |
| | 2) షార్ట్స్ (ట్రైలర్ సిల్మలతో సహా) | |
| | ఎ) 150 మీర్లు వరకు | 75.00 |
| | బి) షార్ట్స్ 300 మీటర్ల వరకు | 150-00 |
| | సి) షార్ట్స్ ప్రతి 150 మీటర్లకు లేదా అందలి భాగమునకు | 125.00 |
| 8. | నదులు కటదముగా ప్రవేశదేయ దీపాలంకరణలేని ప్రకటనలకు | |
| | ఎ) ఒక చ.మీ. పరిమాణములోపున | 6.00 |
| | బి) 0.50 ఒక చ.మీ.కు మించి 2.50 చ.మీ పరిమాణము లోపున | 9.00 |
| | సి) ప్రతి అదనపు 2.50 చ.మీ లేక అందలి భాగమునకు | 9.00 |
| వరా॥ | కమీషనర్ గారిచే నిర్ణయించబడిన ప్రదేశముల పన్ను గాక 8వ బిటమునందు చూపబడిన పన్ను అదనము | |
| 9. | అడ్వర్టైజ్ పేరు కలి "అద్దెకు ఇవ్వబడును" అని పేరు బ్రాని దీపాలంకరణగాని బాగా బోర్డు ఉంచుటకు | |
| | (ఎ) ఒక చ.మీ పరిమాణము లోపున | 3.00 |
| | (బి) ఒక చ.మీ నుండి 2.50 చ.మీ పరిమాణము లోపున | 5.00 |
| | (సి) ప్రతి అదనపు 2.50 చ.మీ లేక అందలి భాగమునకు | 6.00 |
| 10. | పేలం జరుగు ప్రదేశంలోని బోర్డులు కాకుండా పేలంజరుగు ప్రదేశం యొక్క పరిసర ప్రాంతంలో ఒకటిన్నీ వెనుక రెండు బోర్డులకు మించకుండా పెట్టుకొనుటకు వేలము దారులకు పర్మిషన్ ఇచ్చుటకు (మున్సిపల్ లాండ్ పోస్టునకు బోడుగగిలించినందుకయ్యే అద్దెతోసహా) | 72.00 |
| 11. | అద్దు చేయబడిన ప్రకటనలు ప్రదర్శించినందుకు | |
| | (ఎ) 60.76 సెం మీ×91.44 సెం.మీ (మొదటి నందుకు | 30.00 |
| | రెండవ నందుకు | 15.00 |
| | ప్రతి అదనపు నందుకు | 12.00 |
| | (బి) పై స్లాబులకంటె ప్రకటనలకు దామాషాన పెంచినరేటు విధింపబడును. | |

(ముజాఫరొద్దీన్ ఖాన్)
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్
పురపాలక సంఘము
జగిత్యాల.

తేది: 15-12.1978
జగిత్యాల.

## నగరసభలో సంజీవయ్యకు నివాళులు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

స్వతంత్ర భారతదేశం సంజీవయ్య 68వ జయంతి సందర్భంగా ఈనెల 18న వెయ్యి సి.ఎ. సహకారంతో కవిసమ్మేళనం, ఏకపాత్రాభినయ పోటీలు జరిగాయి ఉత్సవాలకు శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ సి హెచ్ జీవానందరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు సంజీవయ్యగారి జీవితం యువతరం నేర్చుకోవాలని ఆయన అన్నారు శ్రీ పోతుకూచి మాట్లాడుతూ సాహితీ రంగంలో సంజీవయ్య చేసిన సేవ అపారమని, నేర నాయకులు ఆయన జీవితాన్ని అలవరచుకోవాలని అన్నారు.

కవుల శ్రీయతులు తీపన్న, అరిపిరాల విశ్వం, వసంతరావు వెంకటరావు, సిద్దిరెడ్డి దేవి, కమలాకర రావు యం యల్ శేషాచారి గద్దితిరులు కవితాపఠనం శ్రీ పి నారాయణరావు, శ్రీ జ కపాణి, శ్రీ డి యస్ విన్నదొరకూడా సంజీవయ్య గురించి పసంగించారు ఏకపాత్రాభినయ పోటీలో పాల్గొన్న కళాకారులకు శ్రీమతి కృష్ణవేణి స జీవయ్య పుష్పగుచ్ఛాలు సమర్పించారు కళ్ళ బాలచంద్ర పాత్రధారులు బహుమతులు పొందారు.

## రాఘవ స్మారక నాటక పోటీలు

అనంతపురం ఫిబ్రవరి 12

ఆంధ్రనాటక రంగ కీర్తి పతిష్ఠలను దశదిశలకు విస్తరింప జేసిన బళ్ళారి రాఘవ సంస్మరణార్థము ప్రతి సంవత్సరం ఏ పి యార్ టి సి 18 వ 20 వ తేదీల మధ్య అనంతపురంలో లలిత కళాపరిషత్ ఆధ్వర్యమున తెలుగు సాంఘిక నాటక నాటికల పోటీలు జరుగుతున్నాయి

1971 వ సంవత్సరము జనవరి నెల 1 వ తేదీ తరువాత ప్రచురింపబడిన నాటకం లేదా నాటికలు మాత్రమే పద్నాలుగు సార్లు లేదా ఆపైనయినా అమ్ముడైన గద నిలా నైనా యుండవలయును. కేటిస్టాంపిక పంపినట్లు పత్రికలు పనేయు ఎవివయమైనా తగిన సృతిముగా వచ్చును

ఇదిగాక ఆంధ్రనాటకపితామహుడు శ్రీధర్మవరం రామకృష్ణమాచార్యులు, శ్రీధర్మవరం గోపాలాచార్యులు శ్రీ కోలాచలం శ్రీనివాసరావు రచించిన "సారంగధర" "పాదుకా పట్టాభిషేకం" రామదాసు, రామరాజు లేక విజయనగర పతనం అనే నాటకాలలో ఏదేనొకటి దానిని ప్రత్యేక పద్యానికు స్వీకరిస్తారు దీనికి పరిగణించబడు 750/లు బహుమతి యివ్వబడును

ద్వితీయ బహుమతులు ఈ నెల 28 వ తేదీ వరకు స్వీకరిస్తారు.

# కేరళలో సూపర్ స్పెషల్ ఫ్యాక్టరీకి త్వరలో శంకుస్థాపన

(ట్రివేండ్రం, ఫిబ్రవరి 12 పి టి ఐ)

కొట్టాయం జిల్లా కిలారువద్ద కేంద్ర ప్రభుత్వ రంగంలో నెలకొల్పే సూపర్ స్పెషల్ ఫ్యాక్టరీకి ఈనెల మూడవవారంలో శంకుస్థాపన జరగనున్నట్టు పరిశ్రమల మంత్రి టి వి. థామస్ నేడు చెప్పారు

ప్రస్తుతం అంతరా ప్రకారం, 1976లో ఆ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని ఆయన చెప్పారు. ఆ ఫ్యాక్టరీలో సాలీనా 80 వేల టన్నుల సూపర్ స్పెషల్ ఉత్పత్తి అవుతుంది.

ఆ ఫ్యాక్టరీ ఏర్పాటువల్ల 1250మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి పరోక్షంగా, మరి 10 వేల మందికి కూడా ఉపాధి లభించే అవకాశం ఏర్పడుతుంది

## యంగ్ మెన్స్ అసోసియేషన్ వార్షికోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 12

నగరంలోని యంగ్ మెన్స్ అసోసియేషన్ వార్షికోత్సవం ఇటీవల జరిగినది

నగర గంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎమ్ లోకిరెడ్డి ముఖ్య అతిథిగా వచ్చారు

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ టి వి. నారాయణ అధ్యక్షత వహించారు

కడప అధ్యక్షులు శ్రీ రామ్ మహబూబ్ నారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు

ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ప్రేమరావు సంస్థ కార్యకలాపాల నివేదిక చదివారు

సంస్థ సంయుక్త కార్యదర్శి శ్రీ బి మధుసూదన్ వందన సమర్పణ చేశారు.

## సల్లగొండ జిల్లా జూనియర్ కాలేజీ టీచర్ల సంఘం

సల్లగొండ, ఫిబ్రవరి 12

తెలంగాణా ప్రాంతపు ప్రభుత్వ జూనియర్ కాలేజీ టీచర్ల సంఘం సల్లగొండజిల్లా శాఖ కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు

అధ్యక్షులు శ్రీ జానాబాయి సయ్యద్ ఖాన్ కార్యదర్శి శ్రీ పి. సోమేశ్వర్, కోశాధికారి శ్రీ జి. లింగారెడ్డి.

## ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్‌కు ప్రారంభోత్సవం

సికిందరాబాద్, ఫిబ్రవరి 12

దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ ఎమ్. సి దాస్ ఆదివారం రైల్ నిలయం ఆడిటోరియంలో ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్‌కు ప్రారంభోత్సవం చేశారు

శ్రీ దాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటకాలు సమాజాన్ని ఉత్తేజపరచాయని దినమంతా కష్టించి పనిచేసే ప్రజలకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందిస్తాయనీ అందువల్ల సాంస్కృతిక సంస్థలు ఉత్తమ నాటకాలను ప్రదర్శించడానికి కృషి చేయాలని కోరారు

తొలుత జి. వేణుగోపాలరావు ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు ఈ సమాజం సాంస్కృతిక కార్యకలాపాలను పెంపొందించడానికి కృషి చేయగలదని ఆయన తెలిపారు

తర్వాత ఎం. జి. రామారావు రచించిన "త్యాలా శిలలు" అనే తెలుగు నాటికను ప్రదర్శించారు. ఊర్వశిగా శ్రీమతి ఆంపాటి లక్ష్మి నటించారు, ఇంకా శ్రీ బి ఎస్. ఎస్ మూర్తి కవిగా వై. కామేశ్వరరావు శిల్పిగా ఎ ఆర్. చక్రపాణి గాయకుడుగా ఎస్. నారాయణమూర్తి శేఖర్‌గా ఆర్ ఎల్ నరసింహ ఆర్టర్‌గా నటించారు. ఈ నాటికకు తాళ్ళూరి శివకామకృష్ణారావు దర్శకత్వం వహించారు

## నాగర్ కర్నూల్ తాలూకా సోషలిస్టుపార్టీ అడ్‌హాక్ కమిటీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12

నాగర్‌కర్నూల్ తాలూకా సోషలిస్టుపార్టీ అడ్‌హాక్ కమిటీ కార్యవర్గానికి ఈక్రింది వారు ఎన్నికయ్యారు.

కార్యదర్శి: శ్రీ మహ్మద్ ఉమార్, సహాయ కార్యదర్శి శ్రీ ఎల్. ఆంజనేయులు గౌడ్ సభ్యులు శ్రీయుతులు ఎమ్. వెంకటరాములు: రాములుగౌడ్, శేఖర్‌రెడ్డి షఫీయర్ రహ్మాన్, శివయ్య

# చమురు వినియోగ, ఉత్పత్తిదేశాల సభ ఏర్పాటుకు విజ్ఞప్తి

వాషింగన్, ఫిబ్రవరి 12 (రాయిటర్)

పరస్పర వ్యాపారం నెలకొన్నచమురు సంక్షోభాన్ని పరిష్కరించేనిమిత్తం చమురు ఉత్పత్తిదేశాలు వినియోగదేశాలు కలసి త్వరలో ఒక సభను ఏర్పాటు చేయాలని అమెరికా యూరప్ ఉమ్మడి మార్కెట్ రాష్ట్రాలు, జపాన్ విజ్ఞప్తి చేసాయి

అధిక పరిమాణంలో చమురు వినియోగించుకొనే పదమూడు దేశాల సభ నిన్న వాషింగ్టన్ పారిభాషిక కొన్ని గంటల లోపే పెద్దగా అన్నిదేశాలూ విజ్ఞప్తి చేసాయి

చమురు ఉత్పత్తి దేశాలతో మధ్యతరగతి దానిని అనుసరించవలదని పాన్స్ హెచ్చరించింది

ఆ సమావేశాన్ని అమెరికా ఏర్పాటు చేసింది

### చమురు ఎగుమతి దేశాల హెచ్చరిక

వియన్నా, అధిక పరిమాణంలో చమురు వినియోగించుకొనే సంపన్నమైన దేశాలన్నీ ఒక గూపుగా తయారైతే చమురు ఉత్పత్తి దేశాలతో మధ్యస్థ అనివార్యం కాగలదని పెట్రోలియమ్ ఎగుమతి దేశాల సంస్థ ప్రధాన కార్యదర్శి హెచ్చరించారు.

వాషింగన్‌లో నిన్న ఏర్పాటు చేసిన సమావేశంపై వ్యాఖ్యానిస్తూ ఆయన నిన్న పైవిధంగా పాత్రికేయులతో అన్నారు

బహుళజాతి సమితి అధ్యక్షత చమురు ఉత్పత్తి దేశాలు వినియోగదేశాల సమావేశం జరగడం మంచిదని ఆయన సూచించారు.

## నాలుగవ తరగతి ఉద్యోగుల కోర్కెలు: ప్రభుత్వంపై విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 12

తెలంగాణా నాలుగవ తరగతి ఉద్యోగుల ఇబ్బందులను కోర్కెలను గడచినపదేళ్లు సంవత్సరాలుగా ప్రభుత్వం పరిశీలిస్తూనే ఉన్నదని. ఎప్పుడు ఈ విషయమై ప్రభుత్వం వద్దకు రాని బాధితుడికి నిన్నా నాలుగవ తరగతి ఉద్యోగుల కోర్కెలను పరిశీలిస్తూ ఉన్నామని తెలుపడం పరిపాటి అయినదని తెలంగాణా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం పోరంపాడు ప్రాతిక్షేళాల కార్యదర్శి ఎ చంద్రయ్య కేంద్ర సంఘం అధ్యక్షులు బి ఓదయ్య, ఉపాధ్యక్షులు జాఫాహుసేన్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

నాలుగవ తరగతి ఉద్యోగుల పరిస్థితి దుర్భరంగా ఉన్నదని ప్రత్యేక తెలంగాణాలోనే వీరి ఇబ్బందులు పస్కారం అవుతాయని తమ కోర్కెలు సాధనకు వీరంతా బహిరంగా వ్యవహరించాలని ఈ నాయకులు కోరారు.

## ఫ్రాన్స్ నౌకాదళ ప్రధానాధికారి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ఫ్రాన్స్ నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్‌మార్క్ డి లాయ్‌బెర్ నిన్న ఉదయం విమానంలో ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు ఫ్రాన్స్ రాయబారి జీన్ డెబ్రోల్ ఇండియన్, భారత నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎస్. కోహ్లి స్వాగతం చెప్పారు.

అడ్మిరల్ లాయ్‌బెర్ ఇక్కడ అమర్ జవాన్ జ్యోతి వద్ద పుష్పగుచ్ఛం ఉంచారు. అనంతరం రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌ను నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్ ఎస్ కోహ్లీని, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్‌ను రక్షణ ఉత్పత్తి వ్యవహారాల శాఖ కార్యదర్శిని కలుసుకొన్నారు.

అడ్మిరల్ లాయ్‌బెర్ ఆగ్రా, బొంబాయి పూనా నగరాలను సందర్శించి, ఈ నెల 14వ తేదీన తిరిగి ఇక్కడకు చేరుకొని మరుసటి రోజు రాత్రి స్వదేశానికి తిరిగి వెళ్తారు.

## పేరూరులో 19 నుండి సోమేశ్వరస్వామి కళ్యాణోత్సవం

మిర్యాలగూడెం, ఫిబ్రవరి 12

మిర్యాలగూడెం తాలూకాలోని పేరూరు గ్రామంలో ఈనెల 19వ తేదీనుండి 24వ తేదీవరకు శ్రీ స్వయంభూసోమేశ్వరస్వామి కళ్యాణోత్సవం జరుగుతుంది

ఈ దేవాలయము చారిత్రక ప్రసిద్ధి నందినది ఇక్కడ ప్రతి సంవత్సరం శివరాత్రికి కళ్యాణ మహోత్సవం అత్యుత్సాహంగా జరుపుకొంటారు.

ఈ కళ్యాణోత్సవం సందర్భంగా అటల పోటీలు నిర్వహించడానికి ఒక కమిటీ ఏర్పాటయినది నల్లగొండ జిల్లాకు చెందిన వారు మా తమ పేరిలో పాల్గొనడానికి అర్జులు వివరాలకు పేరూరులోని పోటీల నిర్వహణ సంఘాన్ని సంప్రదించవచ్చు.

## ప్రాన్స్ నౌకాదళ ప్రధానాధికారి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ఫ్రాన్స్ నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్‌మార్క్ డి లాయ్‌బెర్ నిన్న ఉదయం విమానంలో ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు ఫ్రాన్స్ రాయబారి జీన్ డెబ్రోల్ ఇండియన్, భారత నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎస్. కోహ్లి స్వాగతం చెప్పారు.

అడ్మిరల్ లాయ్‌బెర్ ఇక్కడ అమర్ జవాన్ జ్యోతి వద్ద పుష్పగుచ్ఛం ఉంచారు. అనంతరం రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌ను నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్ ఎస్ కోహ్లీని, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్‌ను రక్షణ ఉత్పత్తి వ్యవహారాల శాఖ కార్యదర్శిని కలుసుకొన్నారు.

అడ్మిరల్ లాయ్‌బెర్ ఆగ్రా, బొంబాయి పూనా నగరాలను సందర్శించి, ఈ నెల 14వ తేదీన తిరిగి ఇక్కడకు చేరుకొని మరుసటి రోజు రాత్రి స్వదేశానికి తిరిగి వెళ్తారు.


HB
అవకాశాలు కలవు
కర్నాటక
రాష్ట్ర లాటరి
రెండు ప్రథమ బహుమతులు:
ఒక్కొక్కటి
రు. 1,00,000 లు.
ఒక టిక్కెట్టు రు. 1/- 17-2-74 తేదీన డ్రా


## వ్యాపారసరళి

## ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్. శ్రీ కె. జయ ప్రకాశ్‌రావ్ అండ్ కంపెనీ
12-2-1974

| | | |
|---|---|---|
| తెల్ల తొన్నలు | 140-00 | 150-00 |
| కప్పి | — | |
| పచ్చ " | 112-00 | 118-00 |
| పసుపు | 320-00 | 400-00 |
| కందులు | 150-00 | 155-00 |
| ఎర్ర కందులు విన్నవి | 145-00 | 150-00 |
| పెసలు | 150-00 | 180-00 |
| మినుములు | 160-00 | 170-00 |
| శనగలు | 218-00 | 222-00 |
| ఉలవలు | 98-00 | 102-00 |
| తెల్లము | 125-00 | 135-00 |
| నల్లలు | 104-00 | 105-00 |
| తదలు | 102-00 | 103-00 |
| మొక్క తొన్నలు | 110-00 | 112-00 |
| విత్తు | 350-00 | 450-00 |
| రింతపండు | 800-00 | 840-00 |
| ఎర్రిగడ్డ | 390-00 | 355-00 |
| ఉలిగడ్డ | 55-00 | 68-00 |
| కుసుమలు | 186-00 | 190-00 |
| నువ్వులు | 380-00 | 480-00 |
| ఆముదాలు | 280-00 | 282-00 |
| పెద్ద కందిపప్పు | 218-00 | 224-00 |
| చిన్న కందిపప్పు | 205-00 | 218-00 |
| చినవ పప్పు | 226-00 | 282-00 |
| పెసర పప్పు | 245-00 | 255-00 |
| శనగ పప్పు | 250-00 | 252-00 |
| సిరిశనగ పప్పు | 215-00 | 220-00 |
| ధనియాలు | 265-00 | 280-00 |
| ఇలాతికాయ | 200-00 | 240-00 |

## దక్షిణ భారత ఉర్దూ అకాడమీ
### ప్రారంభోత్సవానికై ప్రధానిని ఆహ్వానించ దానికి నిర్ణయం

బెంగుళూరు, ఫిబ్రవరి 12 పి టి ఐ)

దక్షిణ భారత ఉర్దూ అకాడమీకి హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభోత్సవంజరపడానికై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఆహ్వానించ దానికి అకాడమీ కేంద్ర కమిటీ నిర్ణయించినది.

మొన్న ఇక్కడ జరిగిన కేంద్ర కమిటీ సమావేశం నిర్ణయాలను అకాడమీ అధ్యక్షుడు, "రహనుమాయి దక్కన్" పత్రికా సంపాదకుడు అయిన శ్రీ సయ్యద్ వికారుద్దీన్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడి చేశారు దక్షిణ రాష్ట్రాలలోని స్వాతంత్ర్య సమర యోధుల జీవిత చరిత్రలను ఉర్దూలో ప్రచురించాలని అకాడమీ ఆంధ్రప్రదేశ్ శాఖ లేసిన ప్రతిపాదనను కేంద్ర కమిటీ ఆమోదించినదని అయిన తెలిపారు సాహిత్య, విద్యా విషయక మానుషత్రిక ప్రచురణకు కూడా సమావేశంలో నిర్ణయించారని ఆయన చెప్పారు.

అకాడమీని గత సంవత్సరం మే నెలలో హైదరాబాద్‌లో స్థాపించారు.

# లఘు పరిశ్రమల ఉత్పత్తులకు అమ్మకం పన్ను నుండి మినహాయింపు సౌకర్యం
## ప్రభుత్వంపరిశీలిస్తున్నట్టు మంత్రి బసిరెడ్డిప్రకటన

(ఆంధ్రభూమి విలేఖరి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 12

పరిశ్రమల స్థాపన సందర్భంలోనే గాక స్థాపించిన తరువాత ఈ పరిశ్రమల నిర్వహణలో కూడా పరిశ్రమలకు ఇక ముందు తోడ్పడుతుందనీ, రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస

గుప్తరోగముల చికిత్సా కేంద్రము

స్త్రీ పురుషులకు శుభసూచన. పెండ్లికన్న ముందు లేక పెండ్లి తరువాత మీకు సంతానం లేక పోవుట అలహీనత ఈ అంటువ్యాధులు గమనించి శీఘ్రముగా డా॥దేశ్‌ముఖ్ ఎల్ ఎం ఎస్‌ను సంప్రతించండి. పూర్వ యౌవన సంపద పొందండి. సరియైన అలహీనతకు ఎలక్ట్రిక్ మిషనుతో చికిత్స చేయబడును. సమయం: ఉదయం 8-00 నుండి 1.00 వరకు సాయం 4-00 నుండి 8-30 గంటల వరకు

డూప్ క్లినిక్

టిలీపాడ్ టాకీస్ పక్కన, మొదటి అంతస్తు సుల్తాన్ బజార్ రోడ్ హైదరాబాదు. ఆం. ప. గమనిక. ఆదివారం కూడా తెరచియుండును

పూర్తియౌవనం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును నరములు అలహీనత వెంటనే ప్రత్యేకతి గాంచిన డా॥రాజా ఎం.ఎస్ సంపదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అన్నంటు కేసు విషయంలో 12 గంటల సమయం బాలను వేళలు ఉ 9-00 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ

సీవనరోడ్ కాచిగూడ సబాల్‌టాకీస్ వద్ద హైదరాబాద్-27 ఫోన్: 53519.

(Khan & Sons)

ఎవరెస్ట్

చేతి పనిముట్లలో సంపూర్ణ విశిష్టత- ఇప్పుడు ఉచిత రీతిని ఇండియాలో లభిస్తున్నవి

జీవిత ఉత్పత్తి చేయబడి ఎగుమతి మార్కెట్లలో ప్రత్యేకంగా విక్రయించబడే ఈ ఎవరెస్ట్ చేతి పనిముట్లు ఇప్పుడు ఇండియాలోని వినియోగదారులకు ఉచిత రీతిని లభించుచున్నవి. అంతర్జాతీయ స్థాయిలలో నాణ్యత, మన్నిక, వాడకం మరియు మన్నికలో పేరెన్నికగన్నవి.

ఇండియాలో తయారీ:

హిందుస్థాన్ ఎవరెస్ట్ టూల్స్ లిమిటెడ్

పూర్వపు హిందుస్థాన్ టూల్స్ లిమిటెడ్

61, సుందర్‌నగర్, న్యూఢిల్లీ-110003.

దక్షిణ ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్

జె. రామశేఖర్ అండ్ కో

10 గోపాలపురం, మద్రాసు-600001

ఫోన్: 28474

కేబుల్: మదరియం, మద్రాసు.

## జర్నలిస్టులపై దౌర్జన్య సంఘటనలు పత్రికల స్వేచ్ఛకు ప్రమాదం

### సంపాదకుల మహాసభ నిరసన

న్యూఢిలి, ఫిబ్రవరి 12 (పిటిఐ)

ఇటీవల కొంతకాలంగా వార్తా పత్రికా కార్యాలయాలపై దాడులు, పత్రికా సంపాదకులపై, జర్నలిస్టులపై జరిగిన దౌర్జన్య సంఘటనలను అఖిల భారత వార్తా పత్రికా సంపాదకుల మహాసభ గర్హించినది. దేశంలో పత్రికలు స్వేచ్ఛగా పని చేయడానికి లేకుండా కొత్తగా ఏర్పడిన ఈ ప్రమాదం విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కూడా విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభ స్థాయీ సంఘ 140వ సమావేశం గత శనివారంనాడు ఆమోదించిన తీర్మానాన్ని నిన్న పత్రికలకు విడుదల చేశారు. పత్రికాకార్యాలయాలపై దాడులు, జర్నలిస్టులపైదౌర్జన్యసంఘటనలు కొన్నిసందర్భాలలో రాజకీయ కారణాలవల్ల సంభవించినట్టు ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

శాసన సభలకు పత్రికలకు మధ్య సత్సంబంధాల ఆవశ్యకతను మరో తీర్మానంలో నొక్కి చెబుతూ, జర్నలిస్టులపై దాడులు, తీర్మానాల ప్రసక్తి ఉత్పన్నమైనప్పుడు, నిర్ణయాలు గైకొనడంలో కొన్ని సందర్భాలలోనైనా అనుసరించే అనుకూలతను గురించి చర్చల నిమిత్తం లోక్‌సభ స్పీకర్ వద్దకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపడానికి కూడా నిర్ణయించినట్లు చెప్పారు.

55 మంది పత్రికా సంపాదకులు పాల్గొన్న సమావేశానికి శ్రీ బి. ఎన్. అజాద్ అధ్యక్షత వహించారు.

## గజ్వేల్ సమితికి సరిపోయే ఎరువుల సరఫరాకై విజ్ఞప్తి

గజ్వేల్, ఫిబ్రవరి 12

జిలాకలెక్టర్ శ్రీ మహ్మద్ మహమూద్ అలీ శుక్రవారం ఈ నెల 7వ తేదీన గజ్వేల్‌ను సందర్శించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. రంగారెడ్డి కలెక్టర్‌ను కలసి సమితిలో ఎరువుల సరఫరా పరిస్థితిని చర్చించారు.

సమితి పరిధిలో సాగు చేసిన వి సీ రకానికి ప్రస్తుతం కేటాయించిన ఎరువుల కోటా సరిపోనందున, మరికొంత కోటాను మంజూరు చేయాలని ఆయన కలెక్టర్‌ను, అభ్యర్థించారు.

తరువాత కలెక్టర్ చిలుపాచెడు జయంతి గ్రామానికి వెళ్ళి అక్కడ జరుగుతున్న హరిజన గృహ నిర్మాణ పనులను తనిఖీ చేశారు.

సిద్దిపేట రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎమ్. సూర్యనారాయణ, సమితి అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి, బి.డి.ఓ., తహశీల్దారు తదితరులతో ఆయన వెంట ఉన్నారు. ఇక్కడి శ్రీకృష్ణ, శ్రీనివాస నియ్యాం పిల్లలనుకూడా కలెక్టర్ ఆప్యాయంగా సందర్శించారు.

## 'పార్టీ పోటీచేయని చోట్ల కాంగ్రెస్ విజయానికి కృషి'

### కమ్యూనిస్ట్ కార్యకర్తలకు రాజేశ్వరరావు విజ్ఞప్తి

న్యూఢిలి, ఫిబ్రవరి 12 (పిటిఐ)

ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, మణిపూర్ లలో కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీ చేయని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టి విజయానికి కృషి చేయాలని పార్టి కార్యకర్తలకు కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

కుల మత భాషా దురభిమానాలు రెచ్చగొట్టగం, దౌష్ట్యాలకు తలపడడం వంటి ఎట్టి చర్యలకైనా అభివృద్ధి నిరోధక పార్టీలు వెనుదీయవని నిన్న ఇక్కడ జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

పదో ఎన్నికలలో గెలవడం, ఓడించడమనేది నేటి ప్రధానమైన సమస్యకాదనీ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అమలు పరుస్తూ వచ్చిన ప్రగతిశీల విధానాలను తారుమారుచేసి, ఇంతవరకూ సాధించిన అభివృద్ధిని హరించివేసే ప్రమాదం ఉన్నదనీ, అదే ప్రధానమైన సమస్య అనిఆయన హెచ్చరించారు.

మనదేశ సమైక్యత సమగ్రతలకే ప్రమాదం ఏర్పడిందనీ, అటువంటి పరిస్థితిలో, కాంగ్రెస్ అభ్యర్థులు, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయడం పార్టి కార్యకర్తల "విద్యుక్తధర్మ"మని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

## ఎరువుల పంపిణీ ఒకే సంస్థ ద్వారా జరిపించాలని సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 12

తెలంగాణా పాలిత యకర్షకసమితికార్యవర్గ సమావేశం మొన్నగాంధీభవన్‌లో జరిగింది. శ్రీ వేములపల్లి భాస్కరరావు అధ్యక్షత వహించారు.

ధాన్యంలెవి విషయంలో మినహాయింపు పొందిన సన్నకారు రైతులకుకూడా రసాయనిక ఎరువుల సరఫరాలో కోటాను నిర్ణయించాలని సమావేశంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఎరువుల పంపిణీ ఒకే సంస్థ ద్వారా జరిపించాలనీ ఈ సమావేశంలో సూచించారు.

రైతులకు ముఖ్యంగా సన్నకారు రైతులకు వ్యవసాయ పనులకోసం విద్యుచ్ఛక్తి సరఫరా జరిగేదంలో చాలా జాప్యం జరుగుతున్నదని, పేరుకుపోయి ఉన్న అవినీతి ఈ విషయంలో పెచ్చరిల్లుతూ ఉన్నదని సమావేశంలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికితెచ్చి, రైతులకు విద్యుచ్ఛక్తి సరఫరా త్వరగా జరిగేలా చర్యలు గైకొనవలసిందిగా అభ్యర్థించాలని సమావేశంలో తీర్మానించారు.

## క్రిమిసంహారక మందుల చట్టంపై గోష్ఠి ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 12

క్రిమిసంహారక ఔషధాలచట్టంపై నిన్న రాజేంద్రనగర్‌లోని కేంద్ర సస్యరక్షణ విషయాల శిక్షణ కేంద్రంలో ఒక గోష్ఠి ప్రారంభమైనది.

రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఇక్బాల్ చంద్ ఈ గోష్ఠిని ప్రారంభించారు.

క్రిమిసంహారక మందుల చట్టంలోని వివిధ నిబంధనలను గురించి ఈ గోష్ఠిలో పరిశీలించి చట్టాన్ని సవరించడానికి సిఫారసులు చేస్తారు.

సస్యరక్షణ విషయాల సంచాలకుడు శ్రీ ఎన్.ఎన్. జెనర్జీ మాట్లాడుతూ చట్టం కింద ఇంతవరకు జరిగిన కృషిని సమీక్షించి భవిష్యత్తులో జరగవలసిన పనినిగురించి సూచనలు చేయాలని కోరారు.

ఈ గోష్ఠిని ప్రారంభించి ఉండవలసిన వ్యవసాయశాఖ జాయింట్ సెక్రటరీ కుమారి అన్నా జార్జి ప్రస్థాన ఆమె ప్రసంగాన్ని శ్రీ కె. రాజన్ చదివారు.

డాక్టర్ నిధులా వందన సమర్పణ చేసారు. గోష్ఠిలో పాల్గొంటున్నవారు ఐదు బృందాలుగా ఏర్పడి వివిధ విషయాలను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు.

వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్న ఈ గోష్ఠి నేడూ, రేపు జరుగుతుంది.

## మాడుగుల గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12

మాడుగుల గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎన్.రామచంద్రారెడ్డి ఈ నెల 8వ తేదీన ప్రారంభోత్సవంచేశారు. 80 వేల 500 రూపాయల ఖర్చుతో ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ, అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంతావశ్యకమని అన్నారు.

సమాచార పౌరసంబంధాల మంత్రి శ్రీ ఇబ్రహీం అలీఅన్వారీ, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె.కె. రెడ్డి, విధానపరిషత్ సభ్యుడు శ్రీ సి. నర్సిరెడ్డి సభలో ప్రసంగించారు.

మొగిలిగిద్ద గ్రామంలో మంచినీటి పథకాన్ని శ్రీ రామచంద్రారెడ్డి ఈనెల 9వ తేదీన శంకుస్థాపన చేశారు.

మహబూబ్‌నగర్ సమితిలోని జెయిన్ అలీపూర్ లంబాడా హౌసింగ్ కాలనీకి కూడా శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

## విశాఖ జిల్లా గ్రామంలో ఒకరి హత్య: 2500 విలువగల నగల దోపిడీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12

విశాఖజిల్లాలోని నోడుపూరు గ్రామంలో గతశుక్రవారం నాడు ఐదుగురు వ్యక్తులు శ్రీ యు. నాగేశ్వరరావు అనే వ్యక్తి ఇంటిపై దాడి చేసి ఆయనను విపరీతంగా కొట్టి చంపివేసి, 2500 రూపాయల నగదు దోపిడీ చేసారని నాడు.

చుండగులు శ్రీ నాగేశ్వరరావు ఇంటిపై దాడిచేసి అయన భార్య నుండి నగలు గుంజుకున్నారని శ్రీ నాగేశ్వరరావు అక్కడి గ్రామస్థులు తెలిపారు. దాడి చేసినవారి జాడలు తెలియలేదు.

పేరు మార్పు

మహమ్మద్ అస్గర్‌ఖాన్ అని పిలువబడే నేను నా పేరు శ్రీ అలీఖాన్, కమర్షియల్ టాక్సులు పన్ను హాలీపు, నివాసం, నెం: 22-1-138/1 తమాసరీ ఖాన్ మసీదు సమీపంలో, కాలిఖబర్, అలిఖబర్ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ నగరం, హైదరాబాద్-24 అను నేను ప్రస్తుతం వున్నటి నా పేరును "షాజీ"గా మార్చుకోవాలనే సంకల్పాన్ని అందరికీ తెలియజేస్తున్నాను.

(Khan & Sons)

3 రోజుల గొప్ప వేలం అమ్మకం

హైదరాబాద్ మదీనాబిల్డింగ్ లోపల మదీనా వేలం హాలులో

17.2.74 ఆదివారం

ఉదయం 10.00 గంటలకు

18.2.74 సోమవారం

మధ్యాహ్నం 3.00 గంటలకు

19.2.74 మంగళవారం

ఉదయం 10.00 గంటలకు

హైదరాబాద్‌పుర ప్రముఖులు సికింద్రాబాద్ నడి వంచి రన్నింగ్ బాస్కెట్ బాల్ బాక్సెట్లు దాండిలియరు ఇంటీరియర్ గ్లాస్ మార్బుల్ పింగాణి మరియు కంచుబొమ్మలు ఎలక్ట్రిక్ టేబుల్ లాంపులు ఆయిల్ పెయింటింగులు పాత సామాగ్రి మరియు కళలు వగైరా సామానులు ఇనుకాకుండా టేబుల్స్ మరియు కుర్చీలు సోఫాసెట్లు మరియు ఎక్కువ మొత్తంలో సేకరించిన గృహోపకరణవస్తువుల వేలం జరుగబడును సంప్రదించండి:

మహమ్మద్ మహబూబ్

కి.శే. హాజీ మహమ్మద్‌బాంద్ కుమారుడు గవర్నమెంట్ పబ్లిక్ టాస్పెడ్ అస్సదీరు, ప్రొప్రయిటరు మదీనా అపార్ట్‌మెంట్ ఫోన్: 43977

(Khan & Sons)

ఒక కప్పు లిప్టన్ హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ లో లభించును




పేదవేడు రుచులుగలవారికికూడా దుంచేది, సువాసన మరియు చిక్కదనము కలిసివచ్చేది లిప్టన్ హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ.

ప్యాకెట్లలోను టీ మాత్రమే కొనుగోలు చేయవలసిందిగా విలవిడుచున్నాము

LHGC-13 TEL

డిస్ట్రిబ్యూటర్లు: చెల్లారామ్స్, 3-4, గోడౌన్‌స్ట్రీట్, మద్రాసు-1.

చెల్లారామ్స్, 3-4-377, టుబాకో బజార్, క్లాత్ మార్కెట్, సికింద్రాబాద్.

అమోదిత రిటైల్ డీలర్లు: హైదరాబాద్: టెలారామ్స్, అబిడ్స్‌రోడ్ గన్‌ఫౌండ్రీ * ఆకాశ్‌దీప్ 783, కోఠి బస్‌స్టాండ్ * గ్వాలియర్‌స్టోర్స్, బషీర్‌బాగ్ * గ్వాలియర్ ప్యాలస్, ఆబిడ్‌సర్కిల్, సికింద్రాబాద్; బాలూరి వీరేశలింగం టెక్స్‌టోరియం, జనరల్‌బజార్. * విజయవాడ: ఆర్కెస్ట్రా, గవర్నర్‌పేట. * గుంటూరు: న్యూటెక్స్, బ్రాడీపేట * న్యూ న్యూటెక్స్, చిన్నమ్మ బిల్డింగ్స్, మెయిన్‌రోడ్. * నెల్లూరు: టెరిన్ టెక్స్, టంకోరోడ్ * రాజమండ్రి: నారాయణ్స్ మెయిన్‌రోడ్ * తిరుపతి: న్యూటెక్స్, నం/4, బెస్సీస్ట్రీట్ * ఏలూరు: శ్రీ శ్రీనివాస్, నేర్పు బిల్డింగ్స్ * విశాఖపట్నం: మెస్సర్స్ సోనియా, 26.16.184, మెయిన్‌రోడ్ అమోదిత రిటైల్ కొంటెరు: తిరుపతి: అమర స్టోర్స్, 248, గాంధీరోడ్. కడప సెంటు డిస్ట్రిబ్యూటర్లు: కామదార్ టెక్స్‌టైల్స్, టులాకో బజార్, సికింద్రాబాద్. భీమవరం: నవటెక్స్, మెయిన్‌రోడ్ * కాకినాడ: సోనా, మెయిన్‌రోడ్

మెస్సర్స్: గ్వాలియర్ రేయాన్ మాన్యుఫాక్చరింగ్ (వీవింగ్) కంపెనీ లిమిటెడ్, బిర్లానగర్-గ్వాలియర్.

## ఆకాశవాణి

గురువారం 14-2-1974

### హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ: 6.00 వందే మాతరం 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడి.పంట 7.04 కార్యక్రమవివరణ 7-15 సంస్కృత పఠనం 7.30 లలిత సంగీతం 7.40 ప్రాంతీయ వార్తలు 7-45 సంగీత శిక్షణ 8.20 షేక్ నాగూర్ బ్రదర్స్: వాద్యసంగీతం 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ: 12-05 మహాదాబుపురం సంతానం 12.20 హిందీపాఠము 12-40 కార్మికుల కార్యక్రమము 1.10 తీసీమ 1.30 కారినెట్, వేణువు 1.59 వాతావరణ సూచన, 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా: 5.30 కారినెట్, వేణువు; 5.55 సుఖసంసారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో వార్తలు (ఉర్దూ) 6.25 సానిక ప్రకటనలు 6.30 బాలవిహార్ 6.55 సేద్యసమాచారం 7.00 మాటామంతి 7.15 ఇలూరాకిలి 7.45 చిత్రసీమ 8-00 పుస్తక పరిచయం 8.15 లలిత సంగీతం 8.30 ప్రకటించబడును. 8.45 జానపదగేయాలు 9.15 కారినెటు, వేణువు 9.30 రసమంజరి 10-00 అఖిల భారత రూపకం 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ: 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40 ఉత్సాహలహరి తరంగం యువవాణి: 7.02 కార్యక్రమావళి 7.05 లలిత సంగీతం 7-20 పనంగం (ఉర్దూ) 7-30 పిల్లిగానే 7-50 యూనివర్సిటీ కేంద్రాలే లియ 8.10 చిత్రగీతం 8.20 పాశ్చాత్య సంగీతం 9.00 ఇంగ్లీషు పాట్సేన్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ: 1.45 వాద్య సంగీత 2.00 పిల్లిగానే 2.20 పిల్లిగానే 2.30 ఉత్తర ప్రదేశ్ వాతావరణం (ఉర్దూ) 2.50 సుగం సంగీత 3.02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సాయంవాణి 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6-10 వివిధ కార్యక్రమావళి 6.40 ఆప్ కి పసంద్ 7-02 కార్యక్రమావళి 7-05 రమాకాంత్ కవి: వేణువు 7-20 ఫలితములు 7-50 వార్తాలహరి 8-02 కార్యక్రమావళి 8-05 భజనలు 8-15 రేడియోవార్తాప్రసారం 8-25 వాద్యవైవిధ్య 8-35 సుగంసంగీత్ 9-00 అప్జల్ హుస్సేన్ 9-30 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసారసమాప్తి.

## ప్రభుత్వ కాలేజీటీచర్లకు విద్యామంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (పి. టి. ఐ.)

ప్రభుత్వ డిగ్రీకళాశాలలో తాత్కాలిక పద్ధతిపై పనిచేస్తున్న ట్యూటరు, డిమాన్స్ట్రేటర్ సర్వీసులను త్వరితంగా క్రమబద్ధం చేయడానికి విద్యాశాఖకు ఉత్తర్వు జారీచేయనున్నట్టు విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు చెప్పారు.

ప్రభుత్వ కాలేజీటీచర్ల సంఘ ప్రతినిధి వర్గం తనను కలిసినప్పుడు ఆయన ఈ మేరకు హామీ ఇచ్చారు.

గత ఏడాది జనవరి ఒకటవ తేదీవరకు రెండు సంవత్సరాల సర్వీసును పూర్తిచేసిన డెంపరరీ అసిస్టెంట్ లెక్చరరు, ట్యూటరు, డిమాన్స్ట్రేటర్ సర్వీసును క్రమబద్ధంచేయాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయం గైకొన్నదృష్ట్యా విద్యామంత్రి ఈహామీని ఇచ్చారు.

## ఖమ్మంలో 15 న గ్రామాభివృద్ధి అధికారుల సదస్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ గ్రామాభివృద్ధి అధికారుల రెండవ వార్షిక సదస్సు ఈ నెల 15, 16 తేదీలలో ఖమ్మంలో జరుగుతుంది.

ముఖ్య మంత్రి శ్రీ జె. వెంగళరావు దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి అధ్యక్షత వహిస్తారు.

మహిళా విభాగం సదస్సుకు పంచాయతీ సంచాలకుల మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ప్రారంభోత్సవం చేస్తారు.